ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 74903
Office — 72244

ఉదయం** Regd. A-30

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

చివరి సారిగా వేలం అమ్మకం
రిసాలా అబ్దుల్లాలో సేఠ్ జావటిలాల్ భాన్‌జీభాయ్ కార్యాలయం మరియు బడ్డీస్ భవనంవెనుక మునిసిపల్ నెంబరు లేకుండా రోడ్డు పక్కనున్నటువంటి గోడౌను ప్రక్క గోడౌనుల నెం 5-2-494 495, 496 మరియు 497 శ్రీ మరానిమల్ మరియు జనరల్ పోర్స్ మరియు సేఠ్ పురుషోత్తయ్య 22 ఆగస్టు 1965 ఆదివారం ఉదయం 10 గంటలకు చివరిసారిగా వేలం చేయబడును.
కమర్ అండ్ కో ఆక్షనీర్స్
హాఫిజ్‌బాబా 28-2-640, హైదరాబాద్
B.A.P.

త్వరలో విడుదల! తెలుగునేల మావిషయవిశేషాలతో
"కళా రంగం"
మహోజ్వల కళాత్మక మాస పత్రిక
1/4 క్రౌన్ సైజులో 60 పేజీలు 50 న పైసా.
ఏజెంటుకు 25% కమీషను
ఆంధ్రదేశమంతటా డిపాజిట్టు కట్టగల ఏజెంట్లు కావాలి
వివరాలకు:
కళారంగం—సీతాఫల్ మండి, సికిందరాబాద్
(R-3404)

111229

సంపుటి 5 : సంచిక 315 ★ సికిందరాబాద్ 18-8-1965 బుధవారం ★ 6 పేజీలు : 7 పైసలు

నగరంలో పాకిస్తానీ అనుకూల వర్గాలపై నిఘా

సభ్యుల విజ్ఞప్తిని పురస్కరించుకొని అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 17

నగరంలో జాతి విద్రోహకర శక్తులు, పాకిస్తాన్ అనుకూల వర్గాలపట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, వారు అల్లరి చర్యలకు దిగే అవకాశమున్న దృష్ట్యా గట్టి నివారణ చర్యలు గైకొనాలని అసెంబ్లీలో సభ్యులు నేడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

నేషనల్ డెమోక్రటిక్ వర్గసభ్యులైన శ్రీయుతులు వందేమాతరం రామచంద్రరావు ఎమ్. రామగోపాల్ రెడ్డి, స్వతంత్రపార్టీ సభ్యుడు రామచంద్రరావు దేశభక్తుడే ఒక శాల్ అశ్లీల నవల తీర్మానంద్వారా పరుషు విద్రోహ శక్తుల కార్యకలాపాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

శ్రీ రామచంద్రరావు ఇటీవల కైలు నుండి విడుదలైన ఒకవ్యక్తిని, అస్పత్రి నుండి విడుదలైన మరొకవ్యక్తిని సుమారు 500 మంది భారతవ్యతిరేక, పాకిస్తాన్ అనుకూల నినాదాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకు వెళ్ళిన సంఘటన గురించి ప్రస్తావించారు. కాశ్మీర్‌లో పాకిస్తానీ అతిక్రమణ దారుల అక్రమ ప్రవేశాల ప్రభావం హైదరాబాద్‌లో కూడా కనిపిస్తుందని ఆయన చెప్పారు. అందుచేత ఈ విషయాలపై చర్యలను ఒక కంట కనిపెట్టి ఉంటూ వారి దళ్యర్యలను అణగద్రొక్కడానికి తగు చర్యలు గైకొనాలని కోరారు. ఈ సందర్భంలో శ్రీరామచంద్రరావు బీహార్ ప్రభుత్వ ప్రతినిధి చేసిన ఒక ప్రకటనను ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కోహిమా లో ఇటీవల జరిగిన అల్లర్ల లో పాకిస్తాన్ అనుకూల వారాలు పెకింగ్ అనుకూలవర్గాల హస్తం కూడా ఉన్నదని ఆ ప్రతినిధి చెప్పారు. అందుచేత పెకింగ్ అనుకూలవారాలపై చర్య గైకొన్నట్లే పాకిస్తాన్ అనుకూల వర్గాలపై కూడా ప్రభుత్వం చర్య గైకొనాలని ఆయన సూచించారు. దేశభక్తులైన ప్రజలు ఏమతానికి చెందినవారనే వివక్షతలేకుండా వారికి సంపూర్ణ రక్షణ కల్పించాలని ఆయన అన్నారు.

ఇటీవలి విద్యార్థుల అల్లర్ల సమయంలో ఆవిడ పాపులో ఒక మతానికి చెందిన వారిదుకాణాల అద్దాలు బద్దలు కొట్టబడినవని. దీన్నిబట్టి గాలిమాట విస్తున్నదో ఊహించవచ్చునని అన్నారు.

హైదరాబాద్, పాకిస్తాన్‌ల మధ్య రాకపోకలు స్వేచ్ఛగా జరుగుతున్నాయని దేశప్రయోజనాల దృష్ట్యా ఈ రాకపోకలపై నిఘాఉంచాలని శ్రీ దేశపాండే అన్నారు.

సమాధానమిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రభుత్వం ఈ అన్ని విషయాలను గమనిస్తూనే ఉన్నదని, దీర్ఘకాల చర్యలను అరికట్టడానికి ఏమి యానికి గట్టి చర్యలు గైకొనబడగలవని అన్నారు.

ప్రెస్‌కౌన్సిల్ బిల్లు పై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పిటిఐ.)

ప్రెస్ కౌన్సిల్ బిల్లుమీద నేడు రాజ్యసభలో చర్చ ప్రారంభమయింది. ప్రభుత్వం తరపున రెండు సవరణలు ప్రతిపాదిస్తామని కేంద్ర సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి.ఆర్. పట్టాభి రామన్ సభలో ప్రకటించారు.

విదేశీయుల మంది ఆర్థికసహాయంపొందే పత్రికల విషయంలో ప్రభుత్వమే విచారణకిరిపి, తర్వాత ప్రెస్ కౌన్సిల్ సలహాపొందటం జరుగుతుంది. ప్రెస్ కౌన్సిల్‌కు మేజస్టీరియల్ అధికారం కలుగజేస్తే విపరీత పరిస్థితి నెలకొనుతాయని అలాంటి అధికారం కలుగజేసే నిబంధనను సవరణచేయాలని ప్రభుత్వం కోరింది.

ప్రెస్ కౌన్సిల్ బిల్లుమీద నేడు జరిగిన చర్చలో శ్రీ ఎ.డి. మణి శ్రీ ఎం. ఎం. గోవిందరాజులు, శ్రీ ఎం. ఎస్ గురుపాదస్వామి పాల్గొన్నారు.

గాశ్మీర్‌లో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్టు రక్షణమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పిటిఐ)

శ్రీనగర్‌లో పరిస్థితులు ప్రశాంతంగా ఉన్నదనీ వివిధ మతాలవారు సౌహార్దతగా ఉన్నారనీ అక్కడి యాత్రికులు కూడా యథాప్రకారం ఉన్నారనీ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు పార్లమెంట్‌లో ప్రకటించారు.

యుద్ధవిరమణ రేఖమీదుగా పాకిస్తాన్ సైనికులు భారీయెత్తున దాడి జరపకపోవడానికి అక్కడ సైన్యాలు ఉండటమే కారణమని శ్రీ చవాన్ వివరించారు.

చిన్న చిన్న బృందాలుగా పాకిస్తాన్ దుండగులు కాశ్మీర్‌లో ప్రవేశిస్తున్నారని 470 మైళ్ళ సరిహద్దు పొడవునా ఇలా దుండగుల ప్రవేశం చలేకుండా నివారించే చర్యలు తీసుకోవడం కష్టమని మంత్రి అన్నారు. యుద్ధవిరమణ రేఖ పొడవునా పాకిస్తాని దుండగీడులతో భారత సైన్యాలు పోరాడుతూనే ఉన్నట్టు ఆయన వివరించారు



పదొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఢిల్లీలో ఎర్రకోట వద్ద పతాకావిష్కరణచేసి ప్రసంగించినప్పటి దృశ్యం

సన్యాల్ హత్య కేసులో ఇద్దరికి మరణశిక్ష

మరి ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగారం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పి. టి. ఐ)

సన్యాల్ హత్య కేసులో నిందితులైన శ్రీ చందీ మంజూర్ అనే ఇద్దరికి మరణశిక్ష విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ పి. పి. ఆర్. పాండే నేడు తీర్పు చెప్పారు.

హరిహార్ లంక అమ్ము అనే మరో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

శ్రీ చంద్. మంజూర్ అనే ఇద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష కూడా జడ్జి విధించారు.

మాజీ పబ్లిసిటీ జనరల్ హెచ్. ఎన్. సన్యాల్ గత సెప్టెంబరు 8వ తేదీ రాత్రి న్యూఢిల్లీలోని ఆయన నివాసభవనంలో గొంతుపిసికి హత్య చేసారు.

కార్తీపూట తలుపులు బద్దలుకొట్టి ఇంటిలో ప్రవేశించారనీ దోపిడీ చేశారనీ, హత్య చేశారనే నేరాలపై ఈ సందర్భంలో పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు.

ఐదవ ముద్దాయి అయిన అమిలాల్ అనే అతను అప్రూవర్‌గా మారాడు.

సెప్టెంబర్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రత్యేక తరగతులు

యూనివర్శిటీ అధికారుల అంగీకారం: విద్యార్థుల సమ్మెవిరమణపై ముఖ్యమంత్రిప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఆగస్టు 17

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు వారంరోజుల నుండి జరుపుతున్న సమ్మెను ఉపసంహరించారని, అన్ని శాఖలు తిరిగి మామూలుగా పనిచేస్తున్నాయని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు లెజిస్లేటివ్ అసెంబ్లీలో చెప్పారు.

విద్యార్థుల సమ్మెనుగురించి ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రకటన చేశారు.

ఈరోజు సెప్టెంబర్ పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రమోషన్‌కు అర్హత పొందినట్టి విద్యార్థులకు, రెండవ సంవత్సరపు కోర్సులో చేరుకొని ఆ సంవత్సరాంతంలో జరిగే విశ్వవిద్యాలయ పరీక్షకు మామూలుగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులతోపాటు వారిని కూడా పంపాలని విద్యార్థులు కోరారు. విద్యార్థుల కోరికలకు విశ్వవిద్యాలయాధికారులు అంగీకరించారు.

విద్యార్థులు సమ్మెను విరమించేందుకు ముఖ్యమంత్రి సంతృప్తిని ప్రకటించారు. విద్యార్థులపట్ల పానుభూతి పై ఖరిని ప్రదర్శించినందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు. సమ్మె విరమణ సందర్భంలో ఆంధ్ర చూపిన సందిగ్ధతకు సభ్యుడు శ్రీ కె. వి. బాలాయణ రెడ్డిని కూడా ఆయన అభినందించారు.

ముఖ్యమంత్రి ఇంకా యిలా చెప్పారు: "కొత్తడిగ్రీకోర్సు బి ఎ బి ఎస్ సి బి కామ్ మొదటి సంవత్సరంలో డిటెయిన్ అనట్టి అందరు విద్యార్థులలో సెప్టెంబర్ పరీక్షలో ప్రమోషన్‌కు అర్హతపొందినట్టి విద్యార్థులు (అంటే రెండింటికంటే ఎక్కువ సబ్జక్టులలో తప్పినప్పుడు) రెండవ సంవత్సరపు కోర్సుకు ప్రమోట్ చేస్తాము.

"పైన సూచించిన విద్యార్థుల విషయంలో ప్రతి అనుబంధ కళాశాలలోను ప్రభుత్వ కళాశాలలోను, అత్యధికంగతిలో గల విద్యార్థుల సంఖ్యతో సమితం లేకుండా అక్టోబర్ నుండి ఏప్రిల్ వరకు, రెండవ సంవత్సరం కోర్సుకు సంబంధించిన ప్రత్యేక తరగతులు పరీక్ష కనీసం ఏప్రిల్ నెల ఆఖరు వారంలో వుంటుంది. డిగ్రీ కోర్సు మూడవ సంవత్సరంలో చేరడానికి వీలుగా దీనికి సంబంధించిన ఫలితాలను సకాలంలో ప్రకటిస్తారు

"మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులకు పరీక్షల ప్రస్తుతవిధానం అమలులో

(మిగతా రేవ పేజీలో)

స్వామి రామానంద నిరాహారదీక్షా సంకల్పం

చండీగఢ్, ఆగస్టు 17 (పి. టి ఐ.)

పంజాబీసుబా కోసం సంత్‌ఫతేసింగ్ మరణ నిరాహారదీక్షపూనినట్టే దినిపట్టి రేకంగా తాను కూడా నిరాహారదీక్ష పూనవలసి వస్తుందని స్వామి రామానంద నిన్న పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

కాశ్మీర్‌లోకి ఇటీవల అక్రమంగా ప్రవేశించి దాడులు సాగించిన పాకిస్తానీ దుండగులవద్ద పట్టుబడిన ఆయుధాలు. వీటిలో రైఫిళ్ళు, స్టెన్‌గన్లు, రాకెట్లు, మందుగుండు సామగ్రులు, తేలికరకం మరతుపాకులు కూడా ఉన్నాయి. ఇవిగాక మందులు, ఆహార సామగ్రులు, వస్త్రాలు, ఇతర సామగ్రులు కూడా పాకిస్తాన్ దుండగుల వద్ద పట్టుబడినవి.

కాశ్మీర్‌పై వాయిదా తీర్మానాలకు లోక్‌సభలో అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పిటిఐ)

పాకిస్తాన్ నుండి కాశ్మీర్ లోకి సాయుధ అతిక్రమణ దారుల అక్రమ ప్రవేశాల గురించి చర్చించడానికి లోక్‌సభలో ప్రతిపక్ష వర్గాలు ప్రవేశపెట్టిన రెండు వాయిదా తీర్మానాలకు స్పీకర్ అనుమతి నిరాకరించారు.

ధరల పెరుగుదలపై వచ్చిన వాయిదా తీర్మానాలను కూడా స్పీకర్ తిరస్కరించారు.

ఈ విషయాలను అవిశ్వాస తీర్మానంపై చర్చ పోనుపోనూ వాదుప్రారంభం కానున్న చర్చలో లేవదీయవచ్చునని స్పీకర్ అభిప్రాయపడ్డారు.

బీహార్‌లో అల్లర్లు రాష్ట్రపతిపాలనకి సంబంధించినవనిఅంటూ వాయిదా తీర్మానానికి స్పీకర్ తమ అనుమతిని నిలిపివేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ క్రింద రాష్ట్రప్రభుత్వం సైన్యం సహాయాన్ని కోరినప్పుడు బాధ్యతరాష్ట్రప్రభుత్వానిదే ఉంటుందని ఆయన అన్నారు. శాంతి భద్రతలు కాపాడవలసిన విధిని రాష్ట్రం పూర్తిగా సైన్యానికి అప్పగించినట్టయితే కేంద్రంబాధ్యత ఉద్భవిస్తుందని అన్నారు.

శ్రీ హిరేన్ ముఖర్జీ ఇటువంటి విషయాలను ఇంతకుపూర్వం పత్రికలో చర్చించడం జరిగినదని అన్నారు. శ్రీమతి రేణు చక్రవర్తి కోహిమా లో జరిగినది చాలా తీవ్రవిషయమని. దానిపై ఇక్కడ చర్చజరగాలని అన్నారు.

ఇటువంటి వాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరిస్తూ ఇదివరకు తాను తమకుముందున్న స్పీకర్ ఇచ్చిన రూలింగ్‌లను గురించి ప్రస్తావించి దీని తర్వాతకూడా శ్రీ హిరేన్ ముఖర్జీ గమనిక దృష్టాంతాలుచూపిన పక్షంలో పునః పరిశీలనకు సిద్ధమేనని స్పీకర్ అన్నారు.

ఉథాంట్‌తో భారత ప్రతినిధి చర్చలు

ఐక్యరాజ్య సమితి, ఆగస్టు 17 (రాయిటర్)

కాశ్మీర్ పరిస్థితిపై చర్చ జరిపే నిమిత్తం ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో భారత శాశ్వత ప్రతినిధి శ్రీ బి సి మిశ్రా నేడు సమావేశమైనారు.

గత 24 గంటలలో ఉథాంట్‌తో మిశ్రా సమావేశంకావడం ఇది రెండవ పారి.

పాకిస్తాన్ ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (యు ఎన్ ఐ)

కాశ్మీర్ పరిస్థితిపై అమెరికా విదేశాంగశాఖలో సంప్రతింపులు జరిపే నిమిత్తం బ్రిటన్ విదేశాంగశాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వాషింగ్టన్ వెళ్ళినట్టు బి. బి. సి రేడియో ప్రకటించింది. కాశ్మీర్‌లోని తమ రెండుస్థావరాలను భారత సేనలుతిరిగి స్వాధీనపరచుకోవడంపై సమితి ప్రధాన కార్యదర్శికి పాకిస్తాన్ ఫిర్యాదు చేసినట్టు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

జమ్మూలో 144వ సెక్షన్

జమ్మూ ఆగస్టు 17 (పిటిఐ)

జమ్మూ నగరంలో రెండు వేలపాటు 144వ సెక్షన్ అమలు పరుస్తూ డిస్ట్రిక్ట్ మేజస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేశారు.

కాశ్మీర్‌పై అమెరికా రష్యాలకు ఇండియా సమాచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (యు. ఎన్. ఐ)

పాకిస్తాన్ దురాక్రమణకు పాల్పడిన పరిణామంగా కాశ్మీర్ లోపంథనిమ్మన్న పరిణామాలను గురించి అమెరికా బ్రిటన్, రష్యాలకూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కూ ఇండియా ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇతర దేశాలలోఉన్న భారత రాయబారులకు కూడా కాశ్మీర్ పరిస్థితి వివరించారు.

కాశ్మీర్‌లో పట్టుబడిన పాక్ దుండగులవద్ద చైనా సిగరెట్లు

శ్రీనగర్, ఆగస్టు 17 (యు ఎన్ ఐ)

కాశ్మీర్ లో పట్టుబడిన పాకిస్తానీయులవద్ద చైనా సిగరెట్లు కనిపించాయి. యుద్ధంలో కీలక ఇతివృత్తంగా ఇది ప్రభుత్వ ప్రత్యక్ష నిదర్శనమని సాక్ష్యమును పేర్కొంటుంది.

శ్రీనగర్ సమీపాన దాడిచేసిన పాక్ దుండగుల తరిమివేత

వివిధ రంగాలలో శత్రుసేనలపై మన బలాల ఎదురు కాల్పులు

శ్రీనగర్, ఆగస్టు 17 (పి టి ఐ.)

ఇక్కడకు సుమారు 85 మైళ్ళ దూరాన యూస్‌మార్గ్ వద్ద కల పోలీస్ స్థావరంపై సుమారుమూడువందల మందిపాకిస్తానీ అక్రమ ప్రవేశితదారులు గత రాత్రి భారీయెత్తున దాడి జరపగా భారత సరిహద్దు భద్రతా బలాలు తిప్పికొట్టాయి.

తేలికరకం, మధ్యరకం మరతుపాకులతోటి శతఘ్నులతోటి భారత సైన్యంపై పాకిస్తానీలు కాల్పులు జరిపారు. భారత సైనికులు ఎదురు కాల్పులు జరిపిన ఫలితంగా సెటి వేకువజామున పాకిస్తానీయులు వెనుకంజ వేసారు. సుమారు 12 గంటల పేపు వారు కాల్పులు జరిపి భారత సైనికుల ధాటికి తట్టుకోలేక వారు కాల్పులు ఆపివేశారు.

మన బలాలకు జనసమ్మర్దం ఏమీ వంచలేదు.

శత్రు బలాలకు ఎంత జనసమ్మర్దం కాటిల్లినదీ వెంటనే తెలియలేదు.

శత్రువు మరకలు, దేహాలు కాళ్ళు, వెళ్ళిన గుర్తులమట్టి శత్రుబలాలకు జనసమ్మర్దం సంభవించినట్టు కనిపిస్తున్నది.

ఇది ఇలాఉండగా, యుద్ధవిరమణ రేఖదాటివచ్చిన భారతస్థావరాలపై పాకిస్తానీ సైనికులు తేలికరకం మధ్యరకం మరతుపాకులతోటి శతఘ్నులతోటి నిన్న కాల్పులు జరుపుతూనే ఉన్నారు. ముఖ్యంగా కాంబ్ రంగంలో భారీయెత్తున కాల్పులు జరిపారు.

మన పరిహద్దు భద్రతాబలాలవారు ఎదురుకాల్పులు జరుపుతున్నట్టు రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

ఇక్కడకు 140 మైళ్ళ దూరాన తిత్వాల్ రంగంలో యుద్ధ విరమణ రేఖవద్ద కల భారత స్థావరాలపై 25 పౌండ్ల తుపాకులతోటి తేలికరకం, మధ్యరకం తుపాకులతోటి పాకిస్తానీ సైనికులు కాల్పులు జరిపారు అయితే మనవాళ్ళు ఎదురు కాల్పులు జరిపేసరికి వేటి ఉదయాకిలా పాకిస్తానీయులు కాల్పులు విరమించుకున్నారు.

ఇక్కడకు పశ్చిమోత్తర దిశలో కొన్ని చోట్ల పాకిస్తానీ అక్రమ ప్రవేశిత దారులకూ, మన సరిహద్దు బలాలకూ మధ్య కాల్పులు జరగాయి పాకిస్తానీయులకు

(మిగతా రేవ పేజీలో)

కచ్ పోరాట విరమణ ఒప్పందంపై లోక్‌సభలో విమర్శలు

పాకిస్తాన్ ఆటలు సాగనివ్వరాదని వివిధ ప్రతిపక్షాల సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పి. టి. ఐ)

జనసంఘం, ప్రజాసోషలిస్టుపార్టీ, రిపబ్లికన్, సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నేడు లోక్‌సభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ కాశ్మీర్‌లో కొనసాగిస్తున్న విధ్వంసక చర్యలద్వారా కచ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దుచేయాలని కోరారు.

జనసంఘం నాయకుడు శ్రీ యు. ఎం. త్రివేది నేడు లోక్‌సభలో కచ్ ఒప్పందంపై రెండవరోజు చర్చను ప్రారంభిస్తూ పాకిస్తాన్ దురాక్రమణ వాంఛ అధికమౌతున్నదనీ కచ్‌రాణ్ సందర్భంలోవలె భారతదేశం లొంగుబాటు పై ఖరి ఇదేవిధంగా కొనసాగితే పాకిస్తాన్ దుశ్చర్యలకు అంతమంటూ ఉండదని అన్నారు.

పాకిస్తాన్ కచ్‌రాణ్ ప్రాంతంపై దాడి జరిగినప్పుడే 1960 ఒప్పందాన్ని రద్దుచేసి యుండవలసిందనీ నిన్నిశాశ్వతీ చౌకీలను తిరిగి స్వాధీన పరచుకున్నప్పుడు ప్రదర్శించిన ధైర్య సాహసాలు అవి భారత సైన్యాలు అవాడు కూడా ప్రదర్శించి యుండవలసినదనీ పి యస్ పి. పక్షనేత హెచ్. వి. కామత్ అన్నారు.

దేశంలో మంది అవతరించిన పాకిస్తాన్‌కు భారతదేశంతో శాంతియుత సంబంధాలను నెరపుకోవడంలో విశ్వాసం లేదనీ బలప్రయోగం మాత్రమే వారికి అర్థమవుతుందని రిపబ్లికన్ పార్టీ సభ్యుడు శ్రీ బి పి మౌర్యా అన్నారు.

నిరహార్థుల రక్షణకు కావలసినవంకల్ప బలాన్ని సమకూరుకోవాలని యస్ యస్ పి సభ్యుడు రామసేవక్ యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కచ్ ఒప్పందం దేశ గౌరవ ప్రతిష్ఠలకు ఏ విధంగానూ భంగకరం కాదనీ నివారాల పరిష్కారానికి అనుసరించే అంతర్జాతీయ మార్గాలకు అనుగుణంగా ఉన్నదని కాంగ్రెసు సభ్యులు సమర్థించారు.

అయితే ఒప్పందాలకు భంగకరంగా వ్యవహరించే అలవాటూ, చరిత్ర గల పాకిస్తాన్‌తో ఒప్పందాలు కుదుర్చుకోవ

(మిగతా రేవ పేజీలో)

కార్పొరేషన్ సభ్యుల నిరాహారదీక్ష విరమణ

హైదరాబాద్, ఆగస్టు 17 ఎ ఎన్ ఎస్.

శ్రీయుతులు దేవేందర్ గౌడ్ స్వామి, వెంకటేశం ఇద్దరు వాగ్మల్లప్ప కి నిరసింపా నిరాహారదీక్షను విరమించారు.

ప్రతిపక్షాలకు చెందిన నియోజకవర్గాలలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించే విషయంలో కాంగ్రెస్ పార్టీ పై ఖరికి నిరసనగా పై కార్పొరేటర్లు నిరాహారదీక్ష పూనటం జరిగింది

కార్పొరేటర్లకు పరిష్కరించగలమని మేయర్ శ్రీ శ్యాం రావు వారికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

పంచాంగం

బుధవారం, ఆగస్టు 18

వ్యయ శ్రీ శాంద్ర మాన విశ్వావసు నామ సంవత్సర శ్రావణ శుక్లపక్ష సాయంత్రం గం 6-02 నిం లవరకు తదుపరి పంచమి అశ్వని సాయంత్రం 5-20 నిం.ల వరకు తత్పశ్చాత్ భరణి వర్జ్యం మధ్యాహ్నం గం 1-15 నిం.ల నుండి గం 2-49 నిం.ల వరకు మరల రాత్రి గం 2-59 నిం.ల నుండి 4-34 నిం.ల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ప్రయాణములు వ్యాపార సంబంధమైన ఒప్పందములు, సంగీత నాటక, చలనచిత్రరంగ సంబంధ కీలకములు ఉద్యోగ ప్రయత్నములూ ఉదయము నందును మధ్యాహ్నము నందును శుభఫలితములు నీయజాలవు.

ఆంధ్రభూమి

బుధవారం, 18 ఆగస్టు 65

చివరకు సుఖాంతమైన వివాదం

వారంరోజులు ఉద్రిక్త పరిస్థితిలో ఉన్న తరవాత సమ్మె విరమించినందుకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులూ, సామరస్య పూర్వకమైన, విద్యార్థులకు సంతృప్తికరమైన, పరిష్కారాన్ని కుదిర్చినందుకు ముఖ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డిగారూ, వైస్-చాన్సలర్ డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారూ — అందరూ అభినందనీయులు. ఎడతెగని ప్రతిష్టంభనా, అందువల్ల జనించే ఉద్రిక్తతలూ పట్టుదలలూ ఎవరికీ మంచివి కావు. సోమవారం నాటికి విద్యార్థుల ఉద్రేకం మరింత హెచ్చింది, ఇంకా విశృతపరిణామాలు ఏర్పడే మాచనలు కానవచ్చాయి. సరిగ్గా ఆ సమయంలో శ్రీ కె. వి. నారాయణ రెడ్డిగారు పట్టుదలతో జోక్యంచేసుకుని పరిష్కారంకోసం కృషిచేశారు. ఆయన ప్రత్యేకంగా అభినందనీయులు. ఆయన కానవసభ్యుడు. విశేషించి యూనివర్సిటీ సిండికేట్ సభ్యుడు. ఒకప్పుడు యూనివర్సిటీలో అధ్యాపకుడుగా పని చేయడమే కాక, చిరకాలంగా ఆయనకు యూనివర్సిటీ పరిపాలనతో సన్నిహిత సంబంధం ఉంది. అన్నిపక్షాల వాదనలనూ ఆకళింపుచేసుకోగలరు.

ముఖ్యమంత్రి, వైస్-చాన్సలర్, ఉభయులూ విద్యార్థుల కోరికలను సానుభూతితో అర్థంచేసుకుని ఉదారంగా వ్యవహరించి సమస్యను సుఖాంతంగా పరిష్కరించారు. వారి కార్యదక్షత మెచ్చుకోదగినది. శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మధురభాషి; సామరస్యప్రియుడు. అందువల్ల కార్యం సుకరమైంది.

ఆమేరకు అందరూ అభినందనీయులు ఐతే-మొత్తం నడిచిన తతంగాన్ని. సమ్మె తీరును, చివరకు కుదిరిన రాజీ అంశాలను సూక్ష్మంగా పరిశీలిస్తే బయటివారికి అరంకాని విషయాలు చాలా ఉన్నాయి. వాటి లోతుపాతులు అభిజ్ఞులకే తెలియాలి. విద్యార్థుల కోర్కెలన్నింటినీ యూనివర్సిటీ అధికారులు అంగీకరించారు. విద్యార్థి నాయకులు లేవదీసిన ఉద్యమానికి అది ఘనమైన విజయం. అన్ని కోర్కెలూ నెరవేరాక సమ్మె చేయవలసిన అవసరమే హరించిపోయింది. అంచేత సమ్మె విరమణకు అంగీకరించారనే ప్రసక్తి లేదు. "అంగీకరించడం" ఏముంది? కొన్ని డిమాండులు అడిగారు. అవి ఈమోదింపబడాయి సమ్మె అవసరం యింకేముంది? దానంతట దే హరించిపోయింది.

అదటుంచుదాము. ఈ నిర్ణయానికి రావడానికి యూనివర్సిటీ అధికారులకు వారంరోజులు ఎందుకు పట్టింది? విద్యార్థుల ఒత్తిడికి లొంగిపోయారని అనలేము. ఒత్తిడి అక్రమమైనదనిప్పుడు, అక్రమమైనదని తమకు తోచినప్పుడు విద్యార్థులు ఎంత అల్లరిచేసినా యూనివర్సిటీ అధికారులు లొంగరు. యూనివర్సిటీగాని, ప్రభుత్వంగాని ఆపని ఎన్నడూ చెయ్యదు. చెయ్యాలని ప్రాజ్ఞులెవరూ అనరు. అనలేరు. ఉన్నత విద్యా ప్రమాణాలకోసం, క్రమశిక్షణకోసం, యూనివర్సిటీ అధికారులు స్థిరంగా నిలబడినవాడు. సమాజం. ప్రభుత్వం కూడా యూనివర్సిటీని సమర్థిస్తాయి గాని విద్యార్థులనుకాదు.

విద్యార్థుల కోర్కెలు సమంజసమైనవని అనుకున్నారు కనుకనే వాటికి యూనివర్సిటీ అధికారులు అంగీకరించారు. అటువంటప్పుడు, గోటితో పోయేది గొడ్డలిదాకా ఎందుకు తీసుకు వచ్చారు? మొదటనే అంగీకరిస్తే బోలెడన్ని విషాద సంఘటనలు తప్పేవిగదా! వారంరోజుల జాప్యం నిష్కారణంగా కొన్ని అనర్థాలకు దారితీసింది. రెచ్చిపోయిన విద్యార్థులు, వారిలో కలిసిపోయిన రౌడీ మూకలు, సంఘవ్యతిరేకులు, జాతీయ వ్యతిరేకులు ఒక రోజున దౌర్జన్యానికి తలపడి బజారులో ఎందరికో బాధ కలిగించారు. మరొక రోజున యూనివర్సిటీ ఆవరణలో లాఠీచార్జీలు వగైరా జరిగాయి. మరొక విచిత్రమేమిటంటే. యూనివర్సిటీ ఆవరణలో సెక్షన్ 144చట్టం అమలు జరిపారుకాని కాలేజీలు మూసివేయలేదు. ఆ విరుద్ధ చర్యలోని అంతరార్థమేమిటో బయటివారికి బోధపడలేదు. సహేతుకమైన సంజాయిషీ యూనివర్సిటీ అధికారులు యివ్వలేకపోయారు.

చివరి నిముషంలో కలగచేసుకున్న ముఖ్యమంత్రిగారు ప్రారంభంలోనే జోక్యంచేసుకొనియుంటే ఆనాడే సమ్మె ముగిసేది. ఇదేమంత సంక్లిష్టమైన జాతీయ సమస్యకాదు. అందరూ కలిసి కూర్చుంటే ఒక పూటలో తెలిపోవలసింది ఆలస్యానికేమైంది? విద్యార్థుల కోర్కెలన్నీ మంజూరయాయి. అనవసరంగా వారంరోజుల జాప్యం జరిగింది. యూనివర్సిటీ అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోవడం మంచి సంప్రదాయంకాదని ముఖ్యమంత్రి అనుకున్నారు. బహుశా అందుకనే నిగ్రహం చూపించారు. ఐతే సమస్య బజారునపడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాధినేత కలగచేసుకోవడం అవసరంకదా!

నేటి విద్యావిధానమే అస్తవ్యస్తంగా ఉంది. ఇవాళ ఉన్న పద్ధతి రేపుండదు. విద్యాపరిమాణాలు పడిపోయాయి. అది చాలదన్నట్టు విద్యారంగంలోకి రాజకీయాలు ప్రవేశించాయి. వాటిప్రభావంనుండి విద్యార్థులు తప్పించుకోవడం అసాధ్యం. దృశ్యం మారుతుంది. నిజమే సంస్కరణల పేరిట. ప్రయోగాల పేరిట పదేపదే మార్పులు జరుగుతూంటే విద్యార్థులకుకూడా కష్టంగా ఉంటుంది. గమ్యం చెదిరిపోయి ఉద్యమాలలోకి దిగుతారు ఇలాంటి సంకీర్ణ స్థితికి ఎవరు బాధ్యులు?— అంటే నిర్ణయించడం కష్టం. ఎటుచూసినా సాంఘిక జీవితపు పడుగు పేకలేగాక. వ్యవస్థావరంగాకూడా పడుగు పేకలు సడలిపోతున్నాయి. సమగ్రంగా అన్నింటినీ సరిదిద్దే దమడు కానరావడం లేదు.

రాజకీయ పర్యావలోకనం

జాతీయ ఆహార విధానం: ఒక పరిశీలన

నిర్దిష్టమైన జాతీయ ఆహార విధానమంటూ లేనందున ఆహార సమస్య అయోమయంలో పడింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ చేసిన వ్యాఖ్య పలితంగా. ఢిల్లీలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను సమావేశపరచి కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యకు రూపు రేఖలను దిద్దింది. ప్రజలందరికీ కనీసావసరాలైన తిండి బట్ట వసతి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. మాటలతోనూ పీఠాన్నాలతోనూ ప్రజలకు కడుపు నిండదు. కార్యరూపంలో ఏదైనా జరిగితేనే ప్రజలు సంతృప్తి పడతారు. ఇప్పుడు రూపొందించిన ఆహార విధాన పలితంగా ప్రజలందరికీ తిండి కొరత తీరుతుందా. న్యాయమైన సరసమైన ధరలకు సప్లయిజరుగుతుందో లేదో యిప్పుడిప్పుడే చెప్పలేము.

లక్షకు పైగా జనాభా ఉన్న పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టుకోవాలని ఒక సంవత్సరంలో గా పూరి కావాలి 1966 జనవరినాటికి మూడు లక్షల జనాభాగల పట్టణాలని, ఆ లోపున చట్టబద్ధమైన రేషనింగు అమలు జరపాలని ఇందుకయ్యే ఖర్చులకు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది సంవత్సరానికి తలకు రెండున్నర రూపాయలు పడుతుందని అంచనా వేశారు. రాష్ట్రాలు అవసరమని భావించే సందర్భంలో తీసుకు పైగా జనాభా ఉన్న పట్టణాలలో కూడా మామూలు రేషనింగును ప్రవేశపెట్టవచ్చును. మిగులు మిగులు తరుగు రాష్ట్రాలు ప్రవేశాలతమ్యం లేకుండా కారియొత్తున్న పొక్యూరుమెంటు పాగింపాలి. వివిధ రాష్ట్రాల మిగులు తరుగులను గురించి ప్రణాళికాసంఘం నిర్ణయిస్తుంది. వ్యవసాయ ధరల కమీషన్ దీనికి సహాయ పడుతుంది. వీటి నిర్ణయాలు రాష్ట్రాలు విధిగా పాటించాలి.

ఆహారమండలాలు యథావిధిగా వుంటాయి. వ్యవసాయ ధరల కమీషన్ సలహాకు వ్యతిరేకంగాకొన్ని రాష్ట్రాలు కొంగతనంగా సరకుర వాణాగాకుండా, అనితిచర్యలు కొనసాగకుండా వుండేందుకు టోకువ్యాపారస్తులకు, వినియోగదార్లకు గరిష్టధరలు నిర్ణయించాలని కోరినవి. ఆకోర్కెను ఆమోదించటం కూడా జరిగింది అయితే ఈ విధానంలోని చిక్కులనుగూర్చి ఆలోచించాలి. ముఖ్యమంత్రుల సమావేశం ఒక విషయంలో మంచిబాటను ఏర్పాటుచేసింది. ఎట్టిఆహారవిధానాన్నియినా పక్రమంగా అమలుజరపాలంటే, రాష్ట్రాలకు కేంద్రానికి వర్షిహిత సహకారముండాలి, ఈ పయోగ్యత కార్యాచరణకి ఉన్నట్లుగా తోస్తున్నది. విధానాన్ని అమలుపర్చేలో ప్రజలు నియ్యం కోసం కటకటపడుతున్నారు. లోకు వ్యాపారస్తులకు, వినియోగదారులకుగరిష్టధరలు నిర్ణయించాలని సబ్ కమిటీ వారు సూచించారు. ఈ ధరలు రేషనింగు లేని ప్రాంతాలలో పుంటాయి సప్లయి పరిమితిగా లేనప్పుడు ధరలకు ఒడుపు అంటూ వుండదు. ప్రభుత్వం ఎన్ని చర్యలు గైకొన్నా ప్రయోజనం ఉండదు రేషనింగువల్ల సంభవించే అనర్థాలు అనితి ప్రభుత్వానికి తెలుసు ప్రజలు కూడా అనుభవించే ఉన్నారు.

ప్రొక్యూరుమెంటు సమస్యలు

పొక్యూరుమెంటు చురుకుగా పాగిన అనుకొన్న అంచనాలు ప్రభావం ధాన్యం దొరికితే రేషనింగు జయప్రదంగా కొనసాగుటకు అవకాశమున్నది, మన ఆలోచనలు ప్లానులు బాగానేవుంటాయి అవి కార్యరూపంలో పెట్టనప్పుడు వాటి సాధకబాధకాలు తలసాయి మిగులు తరుగు రాష్ట్రాలు పెట్టే సమస్యలు ప్రొక్యూరుమెంటు చేయించిన కోటాలను పూర్తిచేయాలని రేషనింగు పాంతాలకు సప్లయిచేయాలి. ఈ చర్యల పలితంగా ప్రజలలో అసంతృప్తి, పెరుగుతూంది ప్రభుత్వాన్ని చులకనగా చూస్తారు ప్రతిరోజులో ఇరవై ఎన్నికలు రాబోతున్నవి వ్యాపారస్తుడు రైతు విద్యార్థి గారాడు ప్రభుత్వాన్ని దుయ్యబడుతారు. అందరికీ అసంతృప్తి కలిగించే విధానాన్ని ఎన్నిరాష్ట్రాలు అమలులో పెట్టుటకు ముందుకువస్తాయో చూడాలి మిగులు తరుగు రాష్ట్రాలను నిర్ణయించేది హేరింగు కమిషన్ వ్యవసాయ ధరల కమిషన్ ఉనూచన కొంతవరకు బాగానే ఉన్నది మిగులు రాష్ట్రాల వారు మిగులు లేదటూ తరుగు రాష్ట్రాల వారు తరుగు ఎక్కువ చూపిస్తూ వివాదపడేస్థితి వుండదు. పైకమీషన్ల నిర్ణయాలకు రాష్ట్రాలు కట్టుబడి ఉండాలి. ఇది ఆచరణలో ఎంతవరకు సాధ్యమో చూడాలి.

ఆహార సంక్షోభం వున్నప్పుడు ఒక రకమైన కంట్రోలు వుండక తప్పదు మనం ఆహార విషయంలో స్వయం సమృద్ధి సాధించేవరకు ఒక రకమైన ఒత్తిడికి లొంగివుండాల్సిందే. పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టటం మోయలేని భారాన్ని పెత్తినవేసుకోటమే అయితే ఈ కార్యభారాన్ని కేంద్రం, రాష్ట్రాలు కలిసి పంచుకోవటమే అయితే ఆరోగ్యకరమైన పనిగానే భావించాలి

ఆంధ్రభూమి సంపాదకీయంలో వ్రాసినట్టు అయోమయం నుంచి అయోమయానికి దారితీయకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలి

యస్. యస్. రావు

పెరిగిన ధాన్యగవ పంచవర్ష ప్రణాళికలో ప్రజల కొనగోలు శక్తి పెరుగుతుంది గనుక ఆహార ధాన్యాలను కంట్రోలు చేయకపోతే అవక తవకగా ఉన్న ఆహార విధానంవల్ల ప్రణాళిక విఫలమవుతుందని చెప్పారు. చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టుటకు రాష్ట్రాలు సమ్మతించటకు ప్రధాన కారణం అందుకయ్యే ఖర్చులకు కేంద్రం భరించుటకు సిద్ధపడడమే.

మోయలేని భారం

ప్రస్తుత పరిస్థితులలో రేషనింగు అమలుజరపటం సాధ్యపడుతుందా? గత సంవత్సరం పడు పెద పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టుటకు నిర్ణయించి విఫలమైన సంగతి గుర్తు లేదా? అసలు రేషనింగు అంటే ప్రజలంతా వణికిచుకుటారు. అట్టి సందర్భంలో పెదఎత్తున రేషనింగు ప్రవేశపెట్టటం సాధ్యపడుతుందా? విజయవంతంగా కొనసాగుతుందా? ఇవన్నీ అనుమానాస్పదమైన విషయాలు.

ఇప్పుడున్న ఉత్పత్తిరేటు ప్రకారం బియ్యం, గోధుమ 20 మిలియన్ టన్నులకు మించి ఉండదు. అందులో రేషనింగు ప్రవేశపెట్టిన ప్రాంతాల ప్రజలకు 10 మిలియన్ టన్నులు అవసరం. మిగతావారి గ్రామీణ ప్రాంతాల వారికి చిన్న పట్టణాలలో వుండే వారికి అవసరం. పెద్ద పట్టణాలలో రేషనింగు ప్రవేశపెట్టగానే కనీసం రెండు మూడు మిలియన్ టన్నుల ధాన్యం బజారుకు పోతుంది. బాహ్య మార్కెటు స్వైర విహారం చేస్తుంది. రకరకాలైన అనర్థాలు జరుగుతూ వుంటాయి. ప్రస్తుత పరిస్థితి గమనిస్తే, భావ్యం బాగానుండదు ఈ సంవత్సరంలోనే పెద్ద పెద్ద పట్టణాలలో ప్రజలు నియ్యం కోసం కటకటపడుతుంటారు. ఆ పరిస్థితి ఎదుర్కొనటానికి ప్రభుత్వం సిద్ధపడుతుందా? ఇదంతా ఆలోచించవలసిన విషయం.

హిందీసాహిత్యాభివృద్ధికి ఇతోధిక కృషి జరగాలి

నగరంలో ప్రచారక సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ మంత్రి నరసింహారావు సూచన

హైదరాబాద్, ఆగస్టు 17

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యాలయభవన ప్రాంగణంలో స్వాతంత్ర దినోత్సవం. హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక సమ్మేళనం జరిగాయి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర ఉపాధ్యక్షులు శ్రీ నరసింహారావు సభాపతి జాయస్వాల్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తూ స్వాతంత్ర్యాన్ని ఎన్నెన్నో త్యాగాలుచేసి సంపాదించుకొన్నాము. ఆ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవడానికి మనదేశాన్ని అభివృద్ధి పథాన నడిపించడానికి దేశ ప్రజలందరూ ఎంతో శ్రమించవలసివుందని ఉద్బోధించారు.

మధ్యాహ్నం రెండున్నర గంటలకు హైదరాబాదు జిల్లా హిందీ ప్రచారక మండలి సమ్మేళనం ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ విభాగాధ్యక్షులు డాక్టర్ రామనిరంజన పాండే అధ్యక్షతన ప్రారంభమైంది. కుమారి నిరోజిని ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది దక్షిణభారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యదర్శి శ్రీ ఖా. రా. సారంగపాణి స్వాగతంచెబుతూ సభ కార్యకలాపాలను వివరించారు. ప్రచారక మండలి కార్యదర్శి శ్రీ ఎల్. బలరామిరెడ్డి నివేదిక చదివారు.

ఆంధ్రప్రదేశ్ వ్యాయామాధ్యాపకుల సంఘం అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు తమ ప్రారంభోపన్యాసంలో దక్షిణ భారత హిందీప్రచారసభ చెప్పుకున్నట్లుగానే ప్రచారంచేస్తూ హిందీసాహిత్య సంపదను పెంపొందించడానికి మరింత కృషిచేసి హిందీని జాతీయభాషగా పుష్టివంతంగా రూపొందించవలసిందని పిలుపొయిచ్చాడు అవిరళంగా హిందీని అభివృద్ధిపరిస్తే భాషా వివాదమసేది తలఎత్తదు. హిందీ దానంతటదే రాజభాష కాగలుగుతుంది అదేవిధంగా ప్రభుత్వంకూడా హిందీకి విద్యా ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి. విశ్వవిద్యాలయాలు కూడా అందుకు పూనుకోవాలి. రాష్ట్రాల్లో ప్రాంతీయభాషలకు ప్రథమ స్థానాన్నిచ్చి, దేశానికిజాతీయ భాషగా హిందీకి అంతర్జాతీయంగా మరొకభాష ఆంగ్లానికి, పాఠ్య ప్రణాళికలో ఖచ్చితమైన స్థానాన్నివ్వాలి. అవిధంగాఅయితే దేశంలోకూడా రాష్ట్రాలమధ్య భాషా మూలకమైన సమస్య ఏర్పడదు.

యీ సంవత్సరండిసెంబరులో తెలుగును అధికారభాషగా చేయబోతున్నామని. ఇతర భాషా పండితుల వేతనాలతో పాటు హిందీ పండితులకుకూడా సముచితమైన వేతనశ్రేణులు లభింపగలవని ఆశిస్తున్నామనీ, జాతీయ భాషగా హిందీని నిలబెట్టడానికి హిందీ ప్రాంతాలకంటే ఇతర భాషా ప్రాంతాలలోనే ఎక్కువకృషి జరుగవలసి వుంటుందని అన్నారు,

ఆంధ్ర సభ ఉపాధ్యక్షులు శ్రీ జాయస్వాల్ దక్షిణ భారత హిందీ ప్రచార సభను పూజ్య బాపూజీ 1918లో స్థాపించి లగాయితూ హిందీ ప్రచారానికి జరిగిన కృషి సామాన్యమైనది కాదనీ లక్షలాది విద్యార్థులను పండితులను, కవులను, ఉపాధ్యాయులను రచయితలను తయారుచేసిన మనత పరువానిదనీ ఉద్ఘాటించారు,

డాక్టర్ రామనిరంజన్ పాండే తమ ఉపన్యాసంలో అభివృద్ధి చెందిన రష్యాలో రష్యన్ భాష జాతీయ భాషగా వ్యవహరింపబడుతున్నట్లే మన దేశంలో కూడా ఒక జాతీయ భాషయుండడం అవసరమని, హిందీ ప్రచారంలోతొందర పడవలసినఅవసరంలేదని చెప్పారు.

హిందీ పండితుల వేతనస్కేళ్ళ గురించి వారి నియామకములను గురించి హిందీ పీఠాధిపతి పెంచవలసిన అవసరమును గురించి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విశ్వవిద్యాలయాలను కోరుతూ తీర్మానములు ఆమోదించారు

శ్రీయుతులు గోవింద అవస్థి చవాకుల నరసింహమూర్తి, జగదీశ్వరరావు సంతోషూడి నరసింహారావు ప్రభృతులు హిందీ ప్రచార సమస్యలను గురించి ప్రసంగించారు. మెండలి సంయుక్త కార్యదర్శి శ్రీ ఉన్నవ మదనమోహన రావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

విడుదలైన ఖైదీల సంక్షేమం పట్ల అధికశ్రద్ధ అవసరం

అంతర్జాతీయసమావేశంలో భారత ప్రతినిధి భట్టాచార్య ప్రకటన

స్టాక్‌హోమ్, ఆగస్టు 17 (రాయిటర్) నేరాలను నిరోధించడమనే అంశంపై ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న త్రైతీయ మహాసభలో భారత ప్రతినిధి డాక్టర్ బి. కె. భట్టాచార్య నిన్న తమ ప్రసంగంలో, విడుదలైన ఖైదీల విషయంలో ఎక్కువ శ్రద్ధ వహించడం అవసరమని చెప్పారు

మొత్తం రోజులు జరిగే ఈ మహాసభ రేపటితో పూర్తవుతున్నది. వివిధ దేశాలకు చెందిన 1000 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు.

కఠినమైన నియమాలతో కూడిన కారాగారంలో జీవితం గడిపిన ఖైదీలు విడుదల అనంతరం చిత్తం వచ్చినట్టు స్వేచ్ఛగా తిరగడానికి కలిగిన అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవడమన్నది సామాన్యమైన విషయంకాదని డాక్టర్ భట్టాచార్య అన్నారు. కారాగారంలో గడిపిన కాలంలో సమాజజీవనంలో సంబంధాలు కోల్పోయిన ఖైదీలు విడుదల కావడంతో, ఉన్నట్టుండి జీవనోపాధి చూసుకోవడానికి సంబంధించి చొరవ ప్రదర్శించడంలో విశేషమైన ఇబ్బంది ఎదుర్కొనవలసి ఉంటుంది. ఎక్కువ ఇబ్బందులు పొందగువారి అనుమాన దృక్కులు రెండవవైపు పోలీసుల నిరంతరత్వం ఎదుర్కొనవలసి వీరికి జీవనోపాధిని కల్పించడంలో తోడ్పడేవారు ఉండరు అట్టి పరిస్థితులలో వారు తిరిగి నేరాలు చేయడానికి అవకాశం కల్పించినట్లే అగుతుందని ఆయన అన్నారు.

విడుదలైన అనంతరం ఖైదీల సంక్షేమ వ్యవహారాలు చూడవలసిన సంఘం ప్రతినిధులు ఖైదీ విడుదలకు ఐదారుమాసాలముందుండే అతనిని కలుసుకుంటూ విడుదల అనంతరం అతని జీవనోపాధికి సంబంధించిన విషయాలలో తోడ్పడుట అవసరమని మాచించారు. విడుదలైన ఖైదీలకు కొంతకాలంపాటు జరిగే ఉద్యోగం చూపడం ముఖ్యంకాని నాలుగైదు రోజులపాటు చిల్లర మల్లర పనులు చేయడంవల్ల ఎట్టి ప్రయోజనం ఉండదని డాక్టర్ భట్టాచార్య చెప్పారు.

దేశ ప్రయోజనాల రక్షణకు జనసంఘం నిర్వహిస్తున్న కృషి

ప్రజలు ఇప్పుడు గుర్తిస్తున్నారని బచ్‌రాజ్ వ్యాస్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం విఫలమైనదనీ ఇప్పుడు ప్రజలు అపారమైన కష్టనష్టాలకు గురిఅయినందున వారు జనసంఘాన్ని తమ ప్రయోజనాలను అభివృద్ధిపరిస్తున్న పార్టీగా విన్నవ్వారని భారతీయ జనసంఘం అధ్యక్షుడు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ అన్నారు. ఢిల్లీలో ఉక్కుపురుషుడు సర్దార్ పటేల్ సమాధివద్ద నివాళులు అర్పించిన తరువాత శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ పైవిధంగా అన్నారు

1967వ సంవత్సరం జనరల్ ఎన్నికలలో తమ పార్టీకి అధికంగా విజయం లభించే అవకాశాలు ఉన్నవనీ, పరిణామాలు విధానంలో మార్పు కొరకు తమ వారి కొనసాగిస్తున్న ఆందోళన ఆహారసమస్యా తదితర సమస్యల పట్ల తమ పార్టీ లనుపరిస్తున్న సమంజసమైన విధానాలు ప్రజలఆదరణను విశ్వాసాన్ని చూరగొన్నదని అన్నారు.

కేరళ ఉదంతాన్ని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలు. యు. పి., బీహార్ ఒరిస్సా రాజస్థాన్ మహారాష్ట్రలలో కాంగ్రెసులో ముఠాతగాదాలు, కాంగ్రెస్ అధ్యక్షుని నిష్క్రమణ విషయంలో జరుగుతూవున్న తతంగం జరుగుతూరు సమావేశాలలో జరిగినకుమ్ములాటలు కాంగ్రెసు పార్టీపై ఇకముందు వివిధమైన ఆశలుపెట్టుకోవడం వృథా అని నిరూపించినవని ఆయన అన్నారు.

కన్ ఒప్పందం, విదేశాల ఒత్తిడి పలితంగా చేసిన పోరమైన అపరాధమని అప్రతిష్టాకరమైన ఈ ఒప్పందాన్ని రద్దుచేయాలని, ప్రజాతిప్రాయాన్ని మన్నించాలని ఆయన ప్రధాని శాస్త్రిని విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ అస్థానంపై పాకిస్తాన్ కన్ను వేసినదనీ. ప్రభుత్వం ఈ విషయంలో ఆలస్యం వహించకూడదనీ అస్థానంలో విదేశీయుల పంచమాంగదళ కార్యకలాపాల విషయంలో ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోకుండా కాలం కాడే కష్టంలో దేశ భద్రతకే ముప్పు వాటిల్లగలదని ఆయన హెచ్చరించారు.

ఆస్థానంలో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని ఆయన అభ్యర్థించారు. సూటిగా శాంతి బృందాన్ని రద్దుచేయాలనీ దేశసమైక్యతకు ప్రాధాన్యత గతకు భంగపడుతుందని మైకేల్ స్కాట్ మరిగి మన దేశంలో అడుగిడటానికి అనుమతించకూడదని ఆయన కోరారు.

దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనీ ఆహారసమస్య అనుదినం మరింత క్లిష్టమవుతున్నదనీ, నిరుద్యోగం పెరిగిపోతున్నదనీ, అయినా ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలను మార్చడానికి సిద్ధంగా లేదనీ పంచవర్ష ప్రణాళికలలో ప్రభుత్వానికేదో స్వార్థమున్నదనీ శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ పేర్కొన్నారు.

ప్రణాళికలను గురించి మౌలికంగా పునరాలోచించనిదే దేశ ఆర్థిక స్థితిలో అభివృద్ధిసాధించలేమనీ ప్లానింగ్ కమిషన్ పునరూపాన్ని ఉమూలాగ్రంగా మార్చివేయాలనీ తద్వారా ప్రణాళికలపలితాలను గురించి స్వేచ్ఛగా పరిశీలన జరపి ఏమీ మీంచడానికి ప్రత్యేక కమిషన్ నియమించాలనీ ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాల మధ్య సంబంధాలు చెడిపోతున్నాయనీ ఆయన అన్నారు. స్వల్పమైన సమస్యలపై కూడా రాష్ట్రాలు కేంద్రాన్ని బెదరించడానికి వెనుదీయడం లేదని శ్రీ వ్యాస్ అన్నారు

పర్యాటక ధోరణులు పెరిగిపోతున్నాయనీ ఈ పరిస్థితినుండి విముక్తిపొందడానికి ఒకే మార్గం కనబడనీ దేశంలో శక్తివంతమైన కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేయటమొక్కటే ఈ చిక్కులను పరిష్కరించగలదని శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ అన్నారు

జగిత్యాలలో సారస్వత జ్యోతి మిత్రమండలి కార్యవర్గం ఎన్నికలు

జగిత్యాల ఆగస్టు 17

డాక్టర్ నంది పోరావు అధ్యక్షతన జరిగిన సభలో సహకార సంఘ భవనంలో ఇటీవల జరిగిన పురప్రముఖులసమావేశంలో సారస్వతజ్యోతి మిత్రమండలి వ్యవస్థాపకుడు శ్రీ వి. వెంకట్రామారావు ఈ సంస్థ వివిధ శాఖల కార్యకలాపాలు జరుగుతాయని వివరించారు. జగిత్యాలలో కూడా మండలశాఖను ఏర్పాటు చేయాలని కోరారు ఈ ప్రతిపాదనకు సభ్యులు అంగీకరించి దీనిపై పేర్కొనినవారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు శ్రీ జి.ఆర్. నరసయ్య ఉపాధ్యక్షుడు: శ్రీ కాసం శివరాజు గుప్త కార్యదర్శి: శ్రీ ఎం. కైలాసపతి. సహాయ కార్యదర్శి: శ్రీ కేశంరయ్య సభ్యులు: శ్రీయుతులు చంద్రమౌళిశాస్త్రి ఎస్ వి సంగయ్య. వని మూలక్ష్మణ్, డాక్టర్ కె. నరసింహారావు ఎ మహారాజ్, బి. దేవరాజం, ఉటూరి పుల్లయ్య

హిందీ ప్రచారసభలో యోగ్యతాపత్ర ప్రదానోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 16

దక్షిణభారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర ప్రాంగణంలో గత పిబ్రవరిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రమాణపత్ర వితరణము జరుగుతుంది ప్రదానోత్సవం పరియంటల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వంశీధరరెడ్డి విద్యామార్తాండ అధ్యక్షతన జరిగింది. హైదరాబాదు హిందీ ప్రేమి మండలి కార్యదర్శి శ్రీ సదేవుడి సత్యనారాయణ నివేదిక సమర్పించారు.

శ్రీ వంశీధరరెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో "మనకు స్వాతంత్ర్యం లభించి 18 సంవత్సరాలైనా మనం మన భాషలను నిర్లక్ష్యంతోనే చూడడం సిగుపడవలసిన విషయమంటూ జాతీయ దృష్టితో మనం ఇంకా ఒక భారతీయ భాషను రాజభాషగా చేసుకోలేకపోవడం శోచనీయమైన విషయమన్నారు.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖా మాత్యులు శ్రీ సూకల రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఎర్పాటు చేసుకొన్నట్లుగానే ఆయా రాష్ట్రాల్లో ఆయా ప్రాంతీయ భాషలకు సముచిత స్థానం లభించినచో జాతీయ భాషగా హిందీ దానంతటదే రూపొందకలుగుతుందని అన్నారు. దక్షిణ భారత హిందీ ప్రచారసభవారి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రమాణ పత్రములు సర్ ప్రథమ ద్వితీయ, తృతీయస్థానాలల్లో ఉత్తీర్ణులైనవారికి బహుమతులు ఒసంగిరి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ ఖా. రా. సారంగపాణి మాట్లాడుతూ. ఇలాంటి సభలు సమ్మేళనములు జరుగుతుండడం వలన హిందీ ప్రచారానికి ఎంతో దోహదం కాగలదనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుగా నడిపినందుకు అందరికూ ధన్యవాదాలు చెప్పారు.

జనగణమనతో కార్యక్రమం ముగిసినది.

బోధన్‌లో భారతీ సాహిత్యసభ

బోధన్, ఆగస్టు 17

బోధన్ భారతీ సాహిత్య సమితి ఆధ్వర్యమున ఈ నెల 14 తేదీన శ్రీనగరేశ్వర మందిరములో శ్రీ మద్భగవద్గీతపై వ్యాసాన కార్యక్రమము జరిగింది. శ్రీ కె. రాఘవాచార్యులు అధ్

మద్రాసు స్టాక్ మార్కెట్లో సౌత్ ఇండియా విస్కోజ్ షేర్ల ధర తగ్గుదల

మద్రాసు ఆగస్టు 17

నేడు మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో టెక్ స్టయిల్స్‌లో వ్యాపారం విరివిగా జరిగినా వేరాలు తగ్గు సాయిలోనే జరిగాయి

ప్లాంటింగ్స్‌లో వ్యాపారం మందకొడిగా సాగింది ఒక్క కొచ్చిన్ మలబార్ టాటాలలో మాత్రం క్రిందటి ముగింపు ధరల స్థాయిలో వ్యత్యాసంగా వేళాలు జరిగాయి

టెక్ స్టయిల్స్‌లో మదుర మిల్స్ టాటాలలో క్రిందటి ముగింపుధరల వద్ద వేళాలు జరిగాయి సౌత్ ఇండియా విస్కోజ్ టాటాల ధర 1-75 తిరువాన్కూరు రేయాన్స్ టాటాల ధర 15 పైసలు తగ్గాయి.

మిశ్రమఖనిజాలలో ఆ బ్యూమి వియమ్ ఇండస్ట్రీస్ టాటాల ధర 12 పైసలు తగ్గింది.

ముగింపుధరలు (ఆగస్టు 17)

కాయిరాజాలిజా-దక్కన్ సుగర్స్ 9-45బ్లూకాంటెన్స్2-25,కొచ్చిన్ మలబార్ 6-80,కళ్యాణిడేలెడ్ కాఫీ25-35, కాకర్ కాఫీబ్యాంకి 8-00, పెరియ కరమలై 3-69,లక్ష్మి 132-50, మధుర 32-75, సౌత్ ఇండియా విస్కోజ్ 104-00, తిరువాన్కూరు రేయాన్స్ 14-90, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 16-00, ఆశోక్ లేయ్లాండ్స్ 6-08, కాన్మియా సిమెంట్ 11-80,ఇండియా సిమెంట్ 5-02, మెట్టూరు కెమికల్ 12-25.

సెక్యూరిటీలు-

కారక ప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1986) 96-00 4 1/2 శాతం (1988) 99-90. మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1970 92-80 4 1/4 శాతం (1972) 91-55 4 1/2 శాతం (1974) 90-10.

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 161-00 ఇండియన్ టెర్రిస్ బ్యాంకు 188-00. పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-75.

మగర్స్:- ఆంధ్రా 11-50, కాఫీ 90-80 ఇ. ఐ. డి. 93-00, కె.సి.పి 23-80, సైమోరు 17-87.

రబ్బర్:-కైలాస్ 4-08, మలంకరా 16-75, రాణిగిరి 25-50. పైకుదం 85-40.

టీ: కేవషోలా 29-85 హైరేంజ్ 12 85 హైల్యాండ్ 14-92 వావ్ మఖ్ 22-10 పార్క్ సైడ్ 24-75 పీ మేడ్ 21-87యునైటెడ్ పిలిగిరి 21-87.

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 16-90 రాణిగిరి 12-00.

టెక్ స్టయిల్స్:- కెంగుటూరు పుల్కిస్ 271-40. బకింగ్ హామ్ 249-00 రాయ బహదూరు కాటన్ 188-40 కొయంబటూరు వీవింగ్ 194-00, ధనలక్ష్మి178-00 మెట్టూరు 209-00,ప్రీమియర్ 149-00 రాజలక్ష్మి 79-60, కాసంత 212-00 వెంకటేశ 184-00

సిమెంట్స్:- ఎసిస్సా 10-00.

కెమికల్స్:- ఫ్యాక్టస్ 4-70, తిరువాన్కూరు కెమికల్స్ 18-80.

రాయోన్స్:- ఫ్రాండర్స్ మోటార్స్ 9 52 ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ 168-00

మిశ్రమ ఖనిజాలు:- విన్నీ 267-50 కార్బొరండమ్ 174-00, మద్రాసు రబ్బర్ 8-60. ప్యాటిక్ పెట్రోలియం 2-52 కాస్టీఇండియా118 00 లెక్స్‌టూల్స్ 118-75 యునైటెడ్ కెమికల్స్ 19-05 వెస్టర్న్ ఇండియా ప్లయిపుడ్ 188.50

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాదు, ఆగస్టు 17

నేడు హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి అరిశారికంగా తెరవబడియే ఉన్నప్పటికీ వ్యాపారం మాత్రం ఏమీ జరగలేదు.

ముగింపు ధరలు (ఆగస్టు 17)

అర్జివరి టాటాల జాబితా -

టెక్ స్టయిల్స్:-ఆజమ్‌జాహి 40-50 డి. వి. ఆర్. 72-50 ఎమ్ ఎస్. కె 1-37 పరిసిల్క్6-81. ఉస్మాన్ షాహి 40-00. మార్వాలక్ష్మి 10-00 ఎమ్మెగ మార్ స్పిన్నింగ్ 100-00. పెన్‌గన్ టెక్ స్టయిల్స్ 75-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్ 11-12; హైదరాబాదు కన్‌స్ట్రక్షన్స్ 20-00. హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కొంతభాగం చెల్లించి వదిలేసిన మోటెడ్స్ ఇండియా 10-00; ఆంధ్రా ఫౌండ్రి 7-50.

కెమికల్స్:- కెమికల్ ఫార్మాస్యూటికల్స్ 16-00, కెమికల్ ఫెర్టిలైజర్స్ 7-50 ఇండో కెమికల్స్ అండ్ సింథెటిక్స్4-40, కోరమాండల్ ఫెర్టిలైజర్ 10-12.

మిశ్రమఖనిజాలు:- హిందుస్తాన్ పోలిమర్స్ 100-00, హిందుస్తాన్ పోలిమర్స్ కొంతభాగం చెల్లించినది 5-50 సింగరేడి కాలరీస్ 9-00; వజీర్ సుల్తాన్ 32-50 తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00 రాంకీ ప్లోర్ 5-75. అచ్చిన్నాస్ సిమెంట్ 86-00 హైదరాబాద్ పోటరీస్ 12-00 నవ్యమ్ సిమెంట్ 100-00. ఇండియన్ డెటోనేటర్స్ 100-00 ఇండియన్ డెటోనేటర్స్ కొంతభాగం చెల్లించినది ఆటోఫిన్ లిమిటెడ్ 47-00. సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్‌సుగర్ 58-40

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-ఆంధ్ర ప్రదేశ్ రుణాలు 4 3/4శాతం(1976) 97-25 4 1/2 శాతం 1974 97-75 4 1/4 శాతం (1970 97-00 (1972 92-00 4 శాతం (1967) 97-00 (1968) 97-00. 1969) 96-50 (1971) 96-25 హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00 1968) 97-00

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండు4 1/4 శాతం (1970) 92-00 4 3/4 శాతం (1975) 94-00.

డిబెంచర్లు - తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రైవేటు షేర్లు: సాటాలజాబితా:- నిజాంసుగర్ 5 శాతం 18-75 నిజాంసుగర్ 4 శాతం 15-00 నిర్వూర్ సేవర్ 6 శాతం 82-76 సిర్పూర్ పేపర్ 6 శాతం 125-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75. పవర్ సిమెంట్స్ 9.8 శాతం 100-00 ఎమ్మెగసూర్ సూర్యలక్ష్మి కాటన్ 9.5శాతం 10-00 పెన్‌గన్ టెక్ స్టయిల్ 95శాతం100-0 స్పిన్నింగ్ 9.5 శాతం 100-00.ఆంధ్రా ఫౌండ్రి 9.8 శాతం 75.00, తెలంగాణా స్పిన్నింగ్ 9.8 శాతం 10-00

రైల్వేలు:- ఎన్. యస్. రైల్వే 5 శాతం 210-00. ఎన్. యస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి, ఆగస్టు 17

రేపటిరోజున (17వ తేదీ యూనిట్ ట్రస్టు ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర 10-15.

తిరిగి కొనుగోలు ధర 10-00.

ప్రత్తి మార్కెట్

బొంబాయి ఆగస్టు 17

నేడు బొంబాయి ప్రత్తి వాయిదా మార్కెట్‌లో వ్యాపారం నిదానంగా సాగింది. వేరాలు తగ్గుసాయిలోనే జరిగి ధర మాత్రం 795-00 వద్దనే నిలకడగా ఉంది. అయితే క్రిందటి ముగింపు ధరపై ఒక రూపాయి ఎక్కువగా 795-00 వద్ద నేడు ప్రారంభమైంది మొత్తం మీద 50 వేళ్ల వ్యాపారం మాత్రం జరిగి ధోరణి నిదానంగా ఉంది

ఇ.సి.ఎ. మొగలాయి జరిల్లా(ఆగస్టు ప్రారంభధర 795 00 ముగింపు ధ 795-00.

నూనెగింజల మార్కెట్

బొంబాయి, ఆగస్టు 17

నేడు బొంబాయి నూనె గింజల మార్కెట్‌లో ధరలు మిశ్రమధోరణిలో ఉన్నాయి. నిన్న తగ్గుదల చూపిన అముదాల ధర నేడు కొంతవరకు ధృఢపడింది అముదాలు వంటి ప్రాంతాలలో వర్షాలు కురవకపోవడం కూడా ఈ ధోరణికి కొంతవరకు కారణం.

వేరుసెనగ రెడీధర నిదానంగాఉంది అవిసెలు రెడీ బాయి దా కూడా వ్యత్యాసంగా తగ్గాయి మొత్తంమీద అముదాలలో 8 వేల క్యాండీల వ్యాపారం జరిగింది.

అముదాలు (ఏప్రిల్) ప్రారంభ ధర 57-25 ముగింపు ధర 88-00

వేరుసెనగ రెడీ 75-25 వేరుసెనగ మూనె 31-95 అవిసెలు (ఏప్రిల్) 110-50

హైదరాబాదు, ఆగస్టు 17

రెడీ ధరలు:- అముదాలు 95-00 ఆముదం 19-75, వెరుసెనగ 127-00, వెరుసెనగమూనె 31-00, వెరుసెనగ నూనె 31-00.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, ఆగస్టు 17

ముగింపు ధరలు

క్లియర్ సెక్యూరిటీలు:-

బిర్లాజనవరి 24-00. డన్‌లప్ రబ్బర్ 23-87. గెస్ట్‌కీన్ విలియమ్స్ 20-12. హిందుస్తాన్ మోటార్స్ 15-19 టాటా జనవరి 12-62.ఇండియన్ అల్యూమినియమ్ 28-775 ఇండియన్ కేబుల్ 31-25. ఇండియన్ పేపర్ 2-60. ఇండియన్ బర్న 23.80 కేశోరామ్ ఇండస్ట్రీస్ 21.94 రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 8-34. ఓరియంట్ పేపర్ 31-80. టెక్ స్టయిల్స్ మెమినరి 23-20.

నాన్‌క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం గవర్నమెంట్ పేపర్ 56-25. 3 శాతం (1986 54-20 3 శాతం (1966-68) 97.65 3శాతం (1970-75 88-20. 3 1/2 శాతం (1967 98-60. 3 1/2 శాతం (1974 89-75 4శాతం (1980) 88-80 4 శాతం (1969) 98-20. 4 1/2 శాతం (1988) 96-75 4 1/2 శాతం (1971) 99-65. 4 1/2 శాతం పెస్ బెంగాల్ (1974) 95-00. 4 శాతం హీరాకుడ్ 1967) 97-75 4 1/2 శాతం ఒరిసా (1976) 90-20. 4 శాతం ఉత్తరప్రదేశ్ (1967) 97 75.

బ్యాంకులు:- హిందుస్తాన్ కమర్షియల్ 10-31 యునైటెడ్ (10-00) 7-63.

కాటన్స్:- భారత్ కామర్స్17-81 బొగ్గు - వనజీరా 3-90.

జనవరి - న్యాంకెస్ 1[illegible]-00 సేమినల్ 16-00. మ్యూ సెంట్రల్

పార్లమెంటు సమావేశాలు



1964 సంవత్సరానికిగాను ఉత్తమ తెలుగు దినపత్రికలుగాను రాష్ట్ర ప్రభుత్వ సమాచారశాఖ ప్రదానం జరిగినప్పటి దృశ్యాలు: పైవరుసలోని మొదటి చిత్రంలో సినీ కళాకారులకు సమాచారశాఖ డైరెక్టర్ వేంగళపేట విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పిన దృశ్యాన్ని చూడవచ్చు

సర్వేపటాల రచనపై హైదరాబాద్‌లో సమూనా కేంద్రం

న్యూఢిల్లీ ఆగస్టు 17

వేళాభ్యుదయానికి రూపొందిస్తున్న అభివృద్ధి ప్రాజెక్టులూ అవసరమైన పటాలు సరేలూ పెంచుగా తయారు చేయడానికి హైదరాబాదులో ఒక సమూనా ఉత్పత్తి శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు

ఆంధ్రలో ఉత్పత్తి కార్యాగారం శిక్షణ కేంద్రం రెండూ పుంటాయి యునైటెడ్ నేషన్స్ ప్రత్యేక నిధి దీనిని నెలకొల్పడానికి సహాయం చేస్తున్నది

దినికవసరమైన పరికరాలు కొనడానికి, విదేశ ప్రవీణులను సేరించడానికి, భారతీయ నిపుణులకి విదేశాలలో శిక్షణకోసం స్థానికులను పంపుటకు ఆయనకోసం చేయడానికి సమితి దినిసహాయం చేస్తుంది ఇందుకుగాను తం ప్రపంచ శిక్షణ కేంద్రానికి 1 48మిలియన్ డాలర్లని కేటాయించింది ఈ ప్రాజెక్టు నిమిత్తం భారత ప్రభుత్వం 1 4 మిలియన్ రూపాయలను వ్యయపరచుతుంది.

ప్రాజెక్టు నిర్వహణ పథకంపైన నేడు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సయుక్తకార్యదర్శి శ్రీ యస్ బి రామచంద్రన్ యునైటెడ్ నేషన్సు ప్రత్యేక నిధి నిర్వహణశాఖాధ్యాలయం డైరెక్టరు శ్రీ అర్థర్ గార్డ్ సిమిర్డ్ సంతశాఖ చేశారు

వరంగల్‌లో పోలీసు ఆత్మహత్య

హైదరాబాదు ఆగస్టు 17

ఎ ఎన్ ఎన్

వరంగల్ పోర్టు పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్న సమయంలో తుపాకితో పొడుచుకుని ఆంజనేయులు అనే పోలీస్ కానిస్టేబుల్ నిన్న ఆత్మహత్య చేసుకున్నాడుఆయనకు పొట్టలో బాగా గాయం తగిలింది

పోలీస్ కానిస్టేబుల్‌కు వివాహమైనది ముగ్గురు పిల్లల తండ్రి ఆత్మహత్యకు కారణం వెంటనే తెలియడం లేదు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణాళిక ముసాయిదా వచ్చే శీతాకాల సమావేశంలో సమర్పణ

న్యూఢిల్లీ ఆగస్టు 17 (యు.ఎన్.ఐ.)

నాలుగవ ప్రణాళిక స్థూల స్వరూపం కల ముసాయిదాను పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ప్రవేశ పెడతారు. నాలుగవ ప్రణాళికపై తుది నిర్ణయం గైకొనే ముందు పూర్తిగా చర్చ జరుగుతుందని ప్రణాళికా మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ పార్లమెంటు ఉభయ సభలలో నేడు తెలిపారు.

23 500 కోట్ల రూపాయల వ్యయ పరిమితికి బదులు 21 500 కోట్ల రూపాయల పెట్టుబడితో కూడిన ప్రణాళిక నే రూపొందించాలని సంకల్పించిన కారణంగా ఈ దశలో మెమొరాండంపై చర్చ జరిపి ప్రయోజనం లేదని ఆయన అన్నారు.

ముసాయిదాను సవరించడానికి ముందే ప్రణాళికకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చజరపడానికి త్వరలోనే ప్రధాని ఒక కమిటిని ఏర్పాటు చేయగలరని ఆయన చెప్పారు. పార్లమెంటులోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఆ కమిటీలో ఉంటారు.

పదిహేను సంవత్సరాల కాలంలో ప్రణాళికవల్ల సాధించిన అభివృద్ధిని అంచనా వేసే నిమిత్తం మిటిని ఏర్పాటుచేసేవిషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని రాజ్యసభలో శ్రీ భగత్ తెలిపారు.

ఇటువంటి కమిటిని ఏర్పాటు చేయాలని శ్రీ శ్యామనందన్ మిశ్రా (కాం) సూచించారు.

జరిగిన విషయం మాత్రమే పార్లమెంటు సభ్యులకు తెలపడంకాక ప్రణాళికను రూపొందించడంలో కారణాలకు సంబంధం ఉండేట్టు చూడాలని అంతకు ముందు శ్రీ భూపేష్‌గుప్తా సూచించారు. ప్రణాళికకు సంబంధించిన అన్ని వివరాలు, సమాచారమూ సభ్యులకు లభించేయాలి పార్లమెంటరీ కమిటీల నియామకంలో జాప్యం జరగడానికి కారణాలు తెలపాలని ఆయన కోరారు. మూడవ ప్రణాళికను రూపొందించడానికి కనీసం ఒకటిన్నర సంవత్సరం వ్యవధి ఉన్నదనగానైనా జాప్యం జరగకూడదు అన్నారు.

పెహ్రూ అ కమిటీలను ఏర్పాటు చేసారని ఆయన అన్నారు.

శ్రీ గుప్తాఅభిప్రాయాన్ని శ్రీ మిశ్రా బలపరచారు

వివిధ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ, ప్రణాళిక ముసాయిదాను రూపొందించే విషయంపై సంప్రదించడం జరుగుతుందనీ శ్రీ భగత్ అన్నారు. అందువల్ల కేవలం జరిగిన విషయాన్ని సభ్యులకు తెలుపుతామనే అనుమానం పెట్టుకొనవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు.

పౌర రక్షణ సలహా సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ ఆగస్టు 17 (యు.ఎన్.ఐ)

పౌర రక్షణ విధానంపై సలహాలు ఇవ్వడానికై కేంద్ర ప్రభుత్వం పౌర రక్షణ సలహా సంఘాన్ని ఏర్పాటు చేసినది.

పౌర రక్షణకు పాంథిక సంస్థల నుండి, స్వచ్ఛంద సంస్థల సేవలను సమీకరించడంలో కూడా యీ సంఘం తోడ్పడుతుంది.

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ నందా యీసలహాసంఘానికి అధ్యక్షులుగా ఉంటారు. పాటియాలా మహారాజు శ్రీ జి ఎస్. ధథక్, లెఫ్టినెంట్ జనరల్ కుల్వంత్ సింగ్ శ్రీ మోహనసిన్హామెహతా యీ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

పౌర రక్షణ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ ఫిన్నాన్సిస్ సభ్యకార్యదర్శిగా వ్యవహరిస్తారు.

చెరకు భూమిపై శిస్తు హెచ్చింపు వేయ రైతుకు హానికరం

ప్రభుత్వ పతిపాదనపై అసెంబ్లీలో పలువురు సభ్యుల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 17

ఆంధ్రప్రాంతంలో చెరకు భూమిపై శిస్తు హెచ్చించాలనే ప్రతిపాదనను అసెంబ్లీలో పలువురు సభ్యులు నేడు నిశితంగా విమర్శించారు

చెరకు వేసిన భూమిపై శిస్తు విధించడానికి నిలబెట్టిన బిల్లుపై సాధారణ చర్చ జరుగుతున్న సందర్భంలో సభ్యులు ఆ ప్రతిపాదనను విమర్శించారు

నేటి చెరకు పాలోన్నతాధికారి అధిక సంఖ్యాకులు బిల్లును వ్యతిరేకించగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ యమలనీ మాధవరెడ్డి కె రాజమల్లు మాత్రం సమర్థించారు తర్వాతి వివరాలు ఆధారంగా తీసుకోవడంవల్ల ఈ బిల్లును విమర్శించారని. ఆంధ్ర ప్రాంతంలో చెరకు వేసిన భూమిపై శిస్తు హెచ్చించినందువల్ల రైతులకు పెద్దగా భారం పెరగదని శ్రీ మాధవరెడ్డి అన్నారు.

చెరకు రేట్లు హెచ్చింపు కాంగ్రెస్ పార్టీ మౌలిక సూత్రాలకు విరుద్ధమని ఈ బిల్లును శిక్షితంగా విమర్శిస్తూ శ్రీ కాపిలాల గోపాలకృష్ణయ్య అన్నారు సమగ్ర వివరపుపై అనుసరించవలసిన నిర్దిష్టమైన ఎన్నరాలను ఆయన సంశయం ప్రకటించారు ఈ బిలును ఆమోదిస్తే పేద రైతులకు మరింత భారం కలుగుతుందని ఆయన అన్నాడు

వ్యవసాయదారులపై ఆదాయ పన్ను విధించడానికి ప్రభుత్వం ఎందుకు విముఖంగాఉన్నదో ఆశ్చర్యంగా ఉన్నదని ఆగస్ అన్నారు. ఆదాయ పన్నులు చాలంటే అభారంసంపన్నులపై పేపడుతుంది. సంపన్నులైన వ్యవసాయ దారులకే ప్రభుత్వ విధానం అనుకూలంగా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

శ్రీ కె. గోవిందరావు నేడు కూడా వ్యతిరేకిస్తూ ఈ బిలును ఉపసంహరించాలని కోరారు ఈ వర్షాకాల సమావేశాలలోనే ఈ బిలును ఆమోదించేయాలని ప్రభుత్వం కోరేపక్షంలో దాని నిపెల్ట్ కమిటీకి నివేదించాలని ఆయన అన్నారు.

చిన్న చెరువులకింద భూములలో చెరకువంటి పోలాలు ఈ బిలు వర్తించకుండా చూడాలని శ్రీ సి. నారాయణ రెడ్డి (కాం) సూచించారు,

పన్ను ఎక్కువైనా హెచ్చించేముందు వ్యవసాయదారుల అభిప్రాయాలను పరిశీలించాలని శ్రీ సి రాజగోపాల నాయుడు (స్వ) అన్నారు. కొంత కాలంగా కెల్లంధర పడిపోతున్న దృష్ట్యా చెరకు రేట్లు పెంచడం సమంజసం కాదని ఆయన అన్నారు.

భూమి శిస్తు హెచ్చించడమే చెల్లు పేరదని చాలామంది సభ్యులు చేసారనీ, చెరకు పాలాలపై శిస్తు హెచ్చించడానికి ప్రభుత్వం ఇంతగా ఎందుకు తొందర పడుతున్నదో అర్థంకావడం లేదని ఆయన అన్నారు.

ఈ బిలువల్ల పేదరైతులు దెబ్బతింటారని శ్రీ పి. గున్నయ్య (కాం) అన్నారు.

ఎరువులు లభించక వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేక రైతులకు అసలే ప్రతికూల వాతావరణం నెలకొన్నదని శ్రీ రామ్‌గోపాల్ రెడ్డి (ఎన్. డి) అన్నారు, చెరకు రేటు హెచ్చించడం అసమర్థనీయం కెల్లంధరను ప్రభుత్వం అరువులో పెట్టకుండా ఉన్నారు. కాని అదనపు పన్నులు మాత్రం విధిస్తున్నదని శ్రీ రామ్‌గోపాల్ రెడ్డి అన్నారు.

కెల ఉత్పత్తిదారులకి చక్కెర ఫ్యాక్టరీకు అనుమతివ్వ అని మ్యూనిసిపల్ పన్నుకు శ్రీ లక్ష్మణస్వామి సూచించారు చెరకు ఉత్పత్తిదారుకు చెలించవలసిన బోనస్ ఇంకనూ కొంతవరకూ చెలించలేదు ఈ బిలును సెలక్ కమిటికి పంపాలని ఆయన అన్నారు

తెలంగాణా ప్రాంతంలోని శిస్తు స్థాయికి ఆంధ్ర ప్రాంతంలోని చెరకు పొలాలపై శిస్తు హెచ్చించేందుకు తెలంగాణాలో శిస్తు తగ్గించి ఆంధ్రాంతంలో కొద్దిగా హెచ్చించితే బాగుంటుందని శ్రీ కె వెంకటరత్నం సూచించారు

ఈ బిలును ప్రజాప్రియ పేకరణకు పంపాలని శ్రీ డి వీరారామయ్య (ఇండి) సూచించారు.

తెలంగాణా ప్రాంతంలోని చెరకు భూమిపై శిస్తు తగ్గించాలని రాష్ట్ర చెరకు వ్యవహారాల సలహా సంఘం సూచించిందని శ్రీ వి విశ్వేశ్వరరావు (కమ్యూ) బిల్లుపై చర్చను ముగిస్తూ అంధ్ర ప్రాంతంలో చెరకు భూమిపై శిస్తు హెచ్చించాలనే ప్రతిపాదన ఈ సంఘం దృష్టియానికి విరుద్ధం వాణిజ్యపంటలపై శిస్తు రద్దుచేస్తామని కొన్ని సంవత్సరాల క్రితం భూమిశిస్తు హెచ్చిస్తూ ప్రభుత్వం చెప్పింది ఈ బిలును ప్రవేశపెటవలసిన అవసరమే లాలేదని శ్రీ విశ్వేశ్వరరావు అన్నారు

ఆ తరువాత సభ రేపు ఉదయానికి వాయిదా పడింది

రాష్ట్రంనుండి పసుపు ఎగుమతులకు అవకాశాల పరిశీలన

హైదరాబాద్ ఆగస్టు 17(పి టి ఐ)

విదేశాలకు పసుపు ఎగుమతి చేయడానికి గల అవకాశాలను ఎగుమతుల అభివృద్ధి మండలి పరిశీలిస్తున్నదని వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి చెప్పారు

శ్రీ కె మాధవరెడ్డి, శ్రీ పి నారాయణ రెడ్డి, పసుపుధరలు పడిపోవడం వల్ల వర్తకుల పరిస్థితిని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తూ ప్రశ్నలు పెటిన తీర్మానంపై సమాధానం చెబుతూ మంత్రి పై విషయం తెలియచేశారు.

పసుపు పంట ఎక్కువైనందువల్ల నే ధరలు తగ్గిపోయినవని, విదేశాలనుండి గిరాకీ తక్కువగా ఉన్నదని శ్రీ బలరామిరెడ్డి చెప్పారు.

విదేశాలకు పసుపు ఎగుమతి చేయడానికి గల అవకాశాలపై ఎగుమతుల అభివృద్ధి సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నారి.

మందుల తయారీలో ఉపయోగపడే ప్రత్యేక రకమైన పసుపు ఉత్పత్తిపై పరిశోధనలు జరపడానికి రాష్ట్ర శాలుగవ ప్రణాళికలో ఒకపథకాన్ని చేర్చడం జరిగినదని మంత్రి చెప్పారు.

పసుపు పండించే రైతులకు 750 రూపాయల వరకు రుణాలు మంజూరు చేస్తున్నట్టుకూడా మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో పసుపు ధరలు, ఇతర రాష్ట్రాలలోని మార్కెట్ ధరలపై ఆధారపడి ఉంటాయని ఆయనఅన్నారు రాష్ట్రంలో దుగ్గిరాల నిజామాబాద్ లలో ఇప్పుడు ఉన్న పసుపు మార్కెట్లతో పాటు కడపలో కూడా మార్కెట్ ఏర్పాటు చేయడానికి చర్యలు గైకొన్నట్టు మంత్రి చెప్పారు.

విజయవాడలో పోలీసు బలం పెంచే విషయమై ప్రభుత్వ పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 17

విజయవాడ పట్టణంలో పోలీసు బలం తగినంతగా లేదని పోలీసు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జనరల్ నిర్వాహకులపై పోలీసుబలం పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని హోమ్ మంత్రి మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు రాష్ట్రశాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెపారు శ్రీ పేట కామయ్య ప్రశ్నకు సమాధానంగా మంత్రి యీ విషయం చెప్పారు

విజయవాడకు చెందిన డాక్టర్ టి వి. ఎస్ చలపతిరావు శ్రీ వి విశ్వేశ్వరరావు పోలీసుబలం పెంచవలసిన అవసరాన్ని గూర్చి ప్రస్తావించగా ఈ అవసరాన్ని ప్రభుత్వం కాలం కాలంతీసుకు తీసుకుంటుందని మంత్రి చెప్పారు ఐతే అవసరాలను పరిశీలించగానే ఉండటం వల్ల యీ ప్రతిపాదన అప్పుడు తోసివుచ్చడం జరిగినదని యీ విషయం ఇప్పుడు ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని మంత్రి చెప్పారు

పట్టణంలోని ఇద్దరు ప్రముఖ న్యాయవాదులు శ్రీ ఎస్ రాజమునిపల్ శ్రీ కర్ణన్ శ్రీ ఖుర్షీద్ తగిలాల ఏడిన్యవహారాలు నెలకొల్పడానికి సిద్ధపడుతున్న దృష్ట్యా పోలీస్ బలాన్ని పెంచవలసిన ప్రభుత్వం పరిశీలనలో ఉన్నదా అని శ్రీ ఎ విశ్వేశ్వరరావు అడిగారు.

హోమ్‌మంత్రి అవునండి అనవిషయం పరిశీలనలో ఉన్నది

టి విశ్వనాథం: ఏమిటి పరిశీలనలో ఉన్నది

హోమ్‌మంత్రి: పోలీసు బలం పెంచే విషయం

గ్రామాధికారుల రాజీనామాలు

రాయలసీమ గ్రామాధికారులు రాజీనామాల పంపిణీలనరి రెవిన్యూమంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి చెప్పారు

గ్రామాధికారులకోర్కెలను వారి ప్రభుత్వంగైకొన్న చర్యలను శ్రీ రామగోపాలరెడ్డి రెవిన్యూ మంత్రి వివరించారు సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా చట్టాన్ని సవరించడానికి కాని వారి భవితవ్యాన్ని నిర్ణయించడానికి కాని ప్రభుత్వం ఎటి చర్యగైకొనలేదని గ్రామాధికారుల సంఘంఅర్థంచేసినది అందువల్ల 1965 ఏ ప్రిల్ 80వతేదీ నుండి పదవీవిరమణకోయాలనిగా మారిన కారణంగా తిప్పానిలిచినది ఈ నిర్ణయం కమిటీ నిపుణులపై రాయలసీమ గ్రామాధికారుల సంఘంతో సహగ్రామాధికారుల ప్రతినిధులతో సంప్రతించినట్లయితే తప్పక ప్రభుత్వం ఒకనిర్ణయంగైకొన్నది ఇప్పిక్ కోర్టుతీర్పు దృష్ట్యా చట్టానికి సవరణలకు అవసరమైన వివరణలను గూర్చి ప్రభుత్వంపరిశీలిస్తున్నదనిమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసినందుకు 1964 జనవరి నుండి 1965 జనవరి వరకు విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలోని 33 మంది గ్రామ మునసబులను ఒక కరణాన్ని ఉద్యోగంనుండి తొలగించినట్టు శ్రీ పి. గున్నయ్య ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. వన్నుల వసూలులో జాప్యం ప్రభుత్వ రికార్డు మరాడం కూడా వారి ఉద్యోగాలనుండి తొలగించడానికి కారణం

సిటీ కరోనర్ చట్టం

హైదరాబాద్ సిటీ కరోనర్ చట్టం రద్దుచేయడంతో 1961 జనవరి 24 వ తేదీనుండి సిటీ కరోనర్ పదవినికూడా రద్దుచేయడం జరిగినదని మంత్రి శ్రీ నిర్ అహమ్మద్ అలిఖాన్ చెప్పారు

సిటీ కరోనర్ చట్టంలోని అంశాలు ఆర్ పి సి 174 176 సెక్షన్‌లలో కూడా ఉన్నాయని కొమినల్ ప్రొసీజర్ కోడ్ రాష్ట్రం అంతటికి వర్తిస్తుంది. కాబట్టి ఇందుకు ప్రత్యేకమైన చట్టం అవసరమని భావించి దాని నిరర్థకం చేయడం జరిగినదని మంత్రి చెప్పారు

జంట నగరాలలో కమేజిస్ట్రేట్ లుగా పనిచేస్తున్న రెవిన్యూ డివిజనల్ అధికారులే ఆర్ పి సి లోని 174 176 సెక్షన్‌లను క్రింద విధులను కూడా నిర్వహిస్తున్నారని అన్నారు చెప్పారు.

వాగ్దానసాగర్ క్రింద అయకట్టు అభివృద్ధికై వినియోగించేందుకు విదేశీ

ఆగస్టు 20న తపాలా ఆఫీసులకు సెలవు

హైదరాబాద్ ఆగస్టు 17

"జన్మాష్టమి" పండగ్యంగా ఆగస్టు 20న తాంతి తపాలా కార్యాలయాలకు సెలవు అయితే అరోజున నిర్ణీత కాలాలలో తపాలా బిళ్ళలు మొదలైనవి విక్రయించబడుతాయి ఎక్స్ ప్రెస్ టి ఎం ఒలను తీసుకుంటారు అరోజు ఒక్కపారి మాత్రమే ఉపసంహరణ డబ్బు చెల్లించిన అ రిజిస్టర్డ్ పసుపులు మాత్రమే తీయబడుతు తంతి తపాలా కార్యాలయాలు పని చేసే కాలంలో అర్జీపరి బిలిగాములు తీసుకుంటారు లేట్ ఫీజు చెలిస్తే ఎక్స్ ప్రెస్ బిలిగాములను ఏ సమయంలోనైనా తీసుకుంటారు.

సామూహిక ప్రచార శిక్షణ సంస్థకు రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

సామూహిక ప్రచార శిక్షణా సంస్థ ప్రారంభోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, శుభాకాంక్ష సందేశాన్ని పంపారు.

"ఈ నెల 17న సామూహిక ప్రచార శిక్షణా సంస్థ ప్రారంభోత్సవం జరుపుతున్న సందర్భంగా శుభాకాంక్షలు పంపుతున్నాను.

"జాతీయ సమృద్ధి కృషిలో సమూహిక

రష్యా వోటింగ్ హక్కును రద్దు చేయించే ప్రయత్నం విరమణ

అమెరికా చర్యపట్ల జనరల్ అసెంబ్లీ ప్రత్యేక కమిటీ సభ్యుల హర్షం

ఐక్యరాజ్యసమితి శాంతిస్థాపన చర్య లకుపుచున్న ఖర్చుల లో తమ వాటా చెల్లించడానికి నిరాకరించినందుకు రష్యా, ఫ్రాన్స్, మరికొన్ని దేశాలకు జనరల్ అసెంబ్లీ లో వోటు హక్కు లేకుండా సమితిచార్టర్ లోని 19వ ఆర్టికల్ ప్రకారం నిషేధం విధింపజేయ అమెరికా రెండేళ్ల క్రితం ప్రారంభించిన ఉద్యమాన్ని నిన్న విరమించినది

88 మంది సభ్యులతో కూడుకొన్న జనరల్ అసెంబ్లీ ప్రత్యేక కమిటీలో ఈ విషయాన్ని ప్రకటిస్తూ అమెరికా ప్రతినిధి ఆర్థర్ జె గోల్డ్‌బర్గ్ ఇకముందు అమెరికా ఐక్యరాజ్యసమితి సాధారణ బడ్జెట్‌కు ఇవ్వవలసిన మొత్తాలనుకూడా ఇవ్వకపోవచ్చునని అయన పరోక్షంగా బెదరించారు.

అమెరికా గైకొన్న ఈ చర్య ఫలితంగా 114 దేశాలకు సభ్యత్వంలేక జనరల్ అసెంబ్లీ ఈనెలే యథాకథంగా పనిచేయడానికి వీలేర్పడినందుకు సభ్యులంతా సంతోషాన్ని ప్రకటించారు.

ఈ కమిటీలో తన తొలి ప్రసంగాన్ని చేస్తూ గోల్డ్‌బర్గ్ ఆర్టికల్ 19 పట్ల అమెరికా తన వ్యాఖ్యానాన్ని మార్చుకోలేదని, అయితే ప్రస్తుత పరిస్థితులలో జనరల్ అసెంబ్లీ దాన్ని అమలు పరచదలచుకోలేదని మాత్రమే గుర్తిస్తున్నదని అన్నారు.

గోల్డ్‌బర్గ్ ప్రసంగానంతరం మాటాడుతూ రష్యా ప్రతినిధి మరోసారి తమ దేశ వైఖరిలో కూడాఎట్టిమార్పు లేదని అయితే ఆర్టికల్ 19ని వర్తింపజేస్తామనే బెదరింపు తొలగిపోయినందుకు ఐక్యరాజ్యసమితికి తమ దేశం సంతోషించదగా పెద్ద మొత్తం విరాళమివ్వడానికి సిద్ధమేనని తెలిపారు.

ఆయుర్వేద డ్రగ్ కాన్ఫరెన్స్

విజయవాడ సమావేశంఅభ్యర్థన

విజయవాడ, ఆగస్టు 17

ఆయుర్వేద మిత్ర మండలి ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశము పట్ల శ్రీ శివరాజ మోహన్ అధ్యక్షత వహించారు.

ఈ నెల మొదటివారం హైదరాబాద్‌లో జరిగిన డ్రగ్ కాన్ఫరెన్సు కు ఆంధ్ర ప్రతినిధిగా హాజరైన డాక్టర్ కె. వి. యస్. అవధానులు కాన్ఫరెన్సు విశేషాలను ఔషధ ఉత్పత్తి దారులు గమనించవలసిన మెలకువలను వివరించారు.

అధ్యక్షుడు తమ ప్రసంగంలో అఖిల భారత స్థాయిలో ఆయుర్వేదోద్యమ కార్యక్రమములను వివరించి ఔషధ ఉత్పత్తి దారులు, ప్యాక్టిషనరు, వైద్యులతో పనిచేయవలసిన అవశ్యకతను వివరించారు. నేడు దేశీయ వైద్యానికి సంబంధించిన చట్టాలు ఒక దారి తెన్నూ లేని స్థితిలో ఉన్నాయనీ ఏ చట్టము చేసినా ముందుగా ప్రజాభిప్రాయము సేకరించాలని ఆయా శాఖల ప్రభుత్వోద్యోగులు సందేహాలకు సమాధానాలు చెప్పేటట్లు ఉండాలనీ ఇందుకు మనం సంఘీభావముతో కృషిచేయవలెనని చెప్పారు.

డాక్టర్ రాధాకృష్ణమూర్తి మాటాడుతూ యీ విషమ విపత్కర పరిస్థితులలో ఆయుర్వేద డ్రగ్ కాన్ఫరెన్సు అఖిల భారత స్థాయిలో జరుపవలసిన అవసరమును వాక్కాణిస్తూ యావన్మంది సహకారము కొరకు విజ్ఞప్తి చేసారు.

వివిధ ప్రాంతముల నుండి వచ్చిన ఫార్మసిస్టులు తమ అవసరములను వివరిస్తూ ప్రసంగించారు.

లచ్చపేట స్కూలు విద్యార్థి సంఘ వార్షికోత్సవాలు

లచ్చపేట ఆగస్టు 17

స్థానిక హైస్కూల్ విద్యార్థి సంఘ మాసిక కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు.

మహ్మద్ ఖుర్షీద్, అధ్యక్షుడు, కె. బాపురావు కార్యదర్శి యస్. నాగభూషణం సహాయ కార్యదర్శి పాంస్కృతిక కార్యదర్శి కె. నాగేశ్వరరావు; గేమ్సు సెక్రెటరీ యస్. హనుమయ్య.

లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యులకు విప్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 యు ఎన్ ఐ

లోక్‌సభ ప్రస్తుత సమావేశాల మొదటి రెండు వారాలలోనుకాంగ్రెస్ సభ్యులంతా రోజంతా సమావేశాలకు హాజరు కావాలని పార్టీ చీఫ్ విప్ అనంతశయనం ఢిల్లీ నుండి ఎక్కడికీ వెళ్ళరాదని ఆదేశించారు.

పార్లమెంటు వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా కేడోకవిప్ జారీ చేశారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశం మొదటి రెండు వారాలలోను ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతుందని ముఖ్యమైన సమస్యలపై వోటింగ్ జరుగవచ్చునని అందువల్ల కాంగ్రెస్ సభ్యులు మొదటి రెండు వారాల పాటు ప్రతి రోజు సమావేశాలకు పూర్తిగా హాజరు కావాలని ఆదేశించినట్లు తెలిసింది.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press. 36, Sarojini Devi Road. Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry.

పత్రికలన్నింటికీ ఒకే నియమావళి

శ్రీమతి ఇందిరాగాంధీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశంలోని పత్రికలన్నింటికీ ఒకే ఒక నియమ నిబంధనావళిని స్వచ్ఛంద పద్ధతిపై రూపొందించాలని యిటీవల ఢిల్లీలో జరిగిన రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం నిర్ణయించినమాట నిజమేనా అని నేడు రాజ్యసభలో శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార రేడియో మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ యీ క్రింది ప్రకటన చేశారు

"దేశంలో పత్రికలన్నింటికీ ఒకేఒక నియమ నిబంధనావళిని ప్రభుత్వంగానీ స్వచ్ఛంద పద్ధతిపైగానీ రూపొందించడానికి చర్యలు తీసుకోవాలని మే 7వ తేదీన యిక్కడ జరిగిన రాష్ట్ర సమాచార మంత్రుల సమావేశం సిఫార్సు చేసింది

"ప్రభుత్వం అధ్యక్షత్రింద నిబంధనావళిని రూపొందించేవిషయంలో 1962లో ప్రభుత్వం నెలకొల్పిన పత్రికల పని హక్కుల సంఘం జాతీయ సమైక్యత, అత్యవసర పరిస్థితులు నిబంధించినంత వరకూ ఒక నియమావళిని రూపొందించింది ఈ నిబంధనావళి పరిశీలనకూ ఆమోదం నిమిత్తం దేశంలోని పత్రికల సంస్థలకూ పత్రికలకూ పంపారు.

"స్వచ్ఛంద పద్ధతిపై నిబంధనావళిని రూపొందించడానికి పత్రికలు చొరవ తీసుకోవాలి పత్రికల వ్యవహారాల మండలిని నెలకొల్పినప్పుడు ఈబాధ్యత ఆ మండలి స్వీకరించాలని పత్రికల విచారణ సంఘం సిఫార్సు చేసింది. పత్రికల వ్యవహారాల మండలి నెలకొల్పడానికి ప్రతిపాదించిన బిల్లు ప్రస్తుతం రాజ్యసభ పరిశీలనలో వుంది".

చైనా సైనిక బలంపై మెక్‌నమరా అభిప్రాయం

రోమ్ ఆగస్టు 17 (ఏ పి)

అమెరికా రక్షణ కార్యదర్శి మెక్‌నమరా అభిప్రాయం ప్రకారం చైనా సైనిక బలం సాధ్యాలు చెప్పుకొతగిన మేమీ కాదు 10 సంవత్సరాల క్రింద ఎలా ఉన్నాయో అవి ఇప్పుడూ అంతేనని అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.

గత 8 సంవత్సరాల నుండి వైమానిక దళాన్ని ఆధునికం చెయ్యటానికి చైనా ఎలాటి చర్యలూ తీసుకోలేదని ఆయన అన్నారు.

ఒక ఇటలీ జాతపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మెక్‌నమరా చైనా యుద్ధ సంసిద్ధతను ప్రస్తావించి, అణ్వాయుధాలను, క్షిపణి నివేశాలను చైనా ప్రభుత్వం విస్తరించుకొని యుండవచ్చన్నారు.

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు సభ్యులను అరెస్టు చేయడం తగదు

స్పీకరుకు వివిధ ప్రతిపక్షాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (పి. టి. ఐ)

పార్లమెంటు సమావేశం జరుగుతున్న సమయంలో సభ్యులను అరెస్టు చేయకండా ఉండేటు చూడటానికై లోక్‌సభలో నేడు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా ప్రయత్నించారు.

రవిశ్యులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడానికై జారీ స్వేచ్ఛను పరిరక్షించేందుకై ప్రభుత్వంతో సంప్రతించి ఒక విధానం రూపొందించవలసినదిగా స్పీకర్‌కు ప్రతిపక్ష సభ్యులు విజ్ఞప్తి చేశారు.

(శ్రీ) సురేంద్రద్వివేది, శ్రీ వాజ్‌పాయ్ మొదలైన కొంతమందిసభ్యులు (బిటిష్ కామన్స్ సభలోను, ఇతర పార్లమెంటులలోను అనుసరిస్తున్నవిధానాన్ని వివరించారు పార్లమెంటులోని వివిధ వర్గాల నాయకులు కలిసి తనతో యీ విషయంపై చర్చ జరపాలని స్పీకర్ శ్రీ హనుమన్‌సింగ్ సూచించారు

సోషలిస్టు సభ్యులు శ్రీ మడిరామ్ భాగ్గీ (శ్రీ) కిషన్ పట్నాయక్ ఇద్దరు లోకసభ సభ్యుల అరెస్టుపై కాల్ అటెన్షన్ నోటీస్ సుగూర్చి కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణు చక్రవర్తి ప్రస్తావించినప్పుడు యీ అంశం ప్రస్తావనకు వచ్చినది.

కాసేపు సభ్యులు ఏ విషయాన్ని గూర్చి మాట్లాడినా రక్షణ నిబంధనల క్రిందనో క్రిమినల్ ప్రాసిక్యూషన్ కోడ్ క్రిందనో అరెస్టు చేసే స్థితి వచ్చినదని ఆమె అన్నారు. ఈ పరిస్థితులలో పని చెయ్యడమే అసాధ్యంగా పరిణమించినదని ఆమెఅన్నారు ప్రతిపక్ష సభ్యులందరూ ఆ మె ను ముక్తకంఠంతో సమర్థించారు.

ఈ అరెస్టులపై తీర్పు చెప్పవలసినది కాను కాదు, ఒక మెజిస్ట్రేటు కాని లేక కోర్టులాని ఆ పనిని చేయాలని స్పీకర్ అన్నారు

శ్రీ పి. బి మౌర్యాను రక్షణ నిబంధనల క్రింద అరెస్టు చేసినప్పుడే యీ సమస్యను చర్చకు తీసుకువచ్చామని శ్రీ ద్వివేది. శ్రీ హోమి దాజీ. స్పీకర్ కు గుర్తు చేశారు. ఇంతకు ముందు యీ విషయాన్ని గూర్చి పరిశీలించడానికి స్పీకర్ అంగీకరించారని శ్రీ దాజీ అన్నారు.

తెలిపోని ఆరోపణలపై తనను రక్షణ నిబంధనల క్రింద అరెస్టుచేశారని ఆతరువాత ఆ ఆరోపణల నన్నిటిని ఉపసంహరించుకోవడమే రక్షణ నిబంధనలను దుర్వినియోగం చేస్తున్నారనడానికి నిదర్శనమని శ్రీ మౌర్యా అన్నారు.

కాను లోకసభలో ఉన్నప్పటికీ తన ఇంటిని పోలీసులు చుట్టుముట్టారనిచెప్పి శ్రీ రామ సేవక్ యాదవ్ సభలోకల వరం లేవదీశారు.

ప్రతిపక్ష పార్టీల సభ్యులందరినీ అరెస్టు చేయడం సమంజసమని ప్రభుత్వం భావిస్తే బాగుంటుందని ఆచార్యకృపలానీ వ్యంగ్యంగా అన్నారు.

దుండగుల తరిమివేత

(1వ పేజీ తరువాయి)

మన సైనికులు నిరిరికంగా జవహట్టం శలుగజేశారు

గ్రామాలలో గృహ దహనాలకూ లూటీలకూ పాకిస్తానీయులు పాల్పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్తాని అక్రమ ప్రవేశిత దారులు గోధుమ బియ్యం ఎత్తుకు పోయినట్టు వార్తలు వచ్చాయి.

ఈ నెల 15వ తేదీ రాత్రిపూట ఒక పరిహద్దు గ్రామంపై పాకిస్తానీయులు దాడి జరిపగా మన సైనికులు కాల్పులు జరిపి పదకొండు మందిని చంపారు భారతీయులలో నలుగురు పౌరులు మరణించారు

అక్రమ ప్రవేశితదారులను పట్టుకోవడంలో మన బలగాలకు గ్రామస్థులు సహాయ పడ్డారు.

ఇది ఇలా ఉండగా శ్రీనగర్ లో అంతా ప్రశాంతంగా ఉన్నది.

అక్రమ ప్రవేశిత దారుల నిర్మూలన కార్యక్రమాన్ని మన భద్రతా బలాలు నిర్వహిస్తున్న పద్ధతిగా కాశ్మీర్ లో పాకిస్తానీయుల సంఖ్య పలచబడిపోయినట్టు కనుపిస్తున్నదని రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి న్యూఢిల్లీలో చెప్పారు.

సమ్మె విరమణపై ముఖ్యమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఉన్నంత కాలం ఈ పర్యాటనలు కొనసాగుతాయి.

"సిబ్బంది పరికరాలు వసతి లభించిన వెంటనే, ఇంజనీరింగు డిగ్రీ కోర్సులకు అనుబంధ తరగతులను నిర్వహించడానికి, సిద్ధాంత రీత్యా విశ్వవిద్యాలయం అంగీకరించిందని ముఖ్యమంత్రిచెప్పారు ఐదేళ్ళ ఇంజనీరింగు కోర్సు, ఇంజనీరింగులో మూడేళ్ళ ప్రత్యేక డిగ్రీకోర్సు, రెంటిలోను, పరిజ్ఞాన నిబంధనల సందర్భంలో పై సిద్ధాంతికంగా పలాంటి విచారణ పుండదు.

"యూనివర్సిటీ కోర్సు పాఠ్యక్రమం విద్యా సంవత్సరపు మొదటి టెరంలోనే అభ్యసించుతుంది. అన్ని కళాశాలలకు పంపడానికి ఏర్పాటులు జరుగుతాయి

"యూనివర్సిటీ మామూలు తరగతులు జూలై 31 వ తేదీ లోపుగా ప్రారంభమౌతాయి.

"మార్కుల మెమొరాండం లోపం చెల్లించవలసిన రుసుము ఇప్పుడు నిర్బంధం చేయబడింది గనుక, ఇందు నిమిత్తం చెల్లించవలసిన రుసుము కి రూపాయల మంది రెండు రూపాయలకు తగ్గించబడుతుంది. కొత్త బి. ఏ, డిగ్రీకోర్సు పరీక్ష రుసుము ప్రస్తుతపు రేట్లకు బదులుగా 2 పబ్లికులకు 10 రూపాయలు. 3. 4 లేక 5 పబ్లికులకు 20 రూపాయలు, అన్ని పబ్లికులకు 25 రూపాయలు వసూలు చేయబడుతుంది కొత్త బి. ఎస్. సి. బి శాస్త్ర కోర్సుల పరీక్షా రుసుములు తరువాత నిర్ణయమౌతాయి

"ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల సమ్మెలో పాల్గొనిన ఏ విద్యార్థిపై ఏ విశ్వవిద్యాలయం లేక ప్రభుత్వం చర్య తీసుకోవడం లేక శిక్ష విధించడం జరగదు. విద్యార్థులపైన దాఖలు చేసిన అన్ని కేసులు వెంటనే ఉపసంహరించబడతాయని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

గడచిన కొద్దిరోజులలోను నగరంలో సంభవించిన చిన్న సంఘటనలకు నిర్వాసితులు, కాము విచారిస్తున్నట్టు కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

సికిందరాబాద్‌లో 7 మంది ఎస్. ఎస్. పి. కార్యకర్తల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 17 పిటిఐ

డాక్టర్ రామమనోహర్ లోహియాను విడుదలచేయవలసినదిగా నినాదాలు చేస్తూ ఆర్. టి. సి బస్సుకు అడ్డంగా నిలువబడి కదలకుండా చేసినందుకు నలుగురు స్త్రీలతో సహా 7 మంది సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తలను సికిందరాబాద్ లో నేడు పోలీసులు అరెస్టుచేసారు.

కచ్ సరిహద్దులపై ఒప్పందం కుదిరే అవకాశం లేనట్టే

న్యూఢిల్లీ, ఆగస్టు 17 (యు. ఎన్. ఐ)

కచ్ సరిహద్దు వ్యవహారంపై ఆగస్టు 20 వ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న చర్చలు ఫలప్రద మౌతాయని ఇండియా భావించడం లేదు. ఐనప్పటికీ చర్చలు జరపడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది.

కచ్ పోరాట విరమణ ఒప్పందం కుదిరి నప్పుడు నెలకొన్న వాతావరణాన్ని బట్టి అదే పరిస్థితి కొనసాగితే సరిహద్దు నేర యానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం ఆశించినప్పటికీ, ఇటీవల కాశ్మీర్‌లో పాకిస్తాన్ పెద్ద యెత్తున దాడి జరిపినందున ఇప్పుడు అట్టి ఆశాభావం ఎంత మాత్రం లేదు.

ఒప్పందం కుదరదన్న విషయం ఇప్పుడు స్పష్టమౌతున్నది గనుకపోరాట విరమణ ఒప్పందం ప్రకారం ఈ వివాదాన్ని అంతర్జాతీయ ట్రిబ్యూనల్ కు సమర్పించడం జరుగుతుంది.

దేశ విభజనకు పూర్వం పాంప్రదాయకంగా ఉన్న సరిహద్దులు స్పష్టంగానే ఉన్నందున కచ్ విషయంలో ప్రాంత సంబంధమైన వివాదమేదీలేదని ఇండియా వాదిస్తున్నది 3500 చదరపు మైళ్ళ ప్రాంతం తమదని పాకిస్తాన్ వాదిస్తున్నది.

ఉభయ దేశాలమధ్య ఉద్రిక్త వాతావరణం దృష్ట్యా ఒప్పందం కుదరడం అసంభవమని పరిశీలకులు అంటున్నారు.

సుప్రీంకోర్టులో అపీలుకు అనుమతికై కేశవసింగ్ దరఖాస్తు

యు. పి. హైకోర్టు పరిశీలనకు స్వీకారం

అలహాబాద్ ఆగస్టు17(యు.ఎన్.ఐ)

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ధిక్కార నేరంపై తనకు విధించిన శిక్షపై సుప్రీమ్ కోర్టులో అపీలుచేసుకొనడానికి అనుమతించవలసినదిగాకోరుతూ శ్రీ కేశవసింగ్ దాఖలు చేసిన దరఖాస్తును అలహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు పరిశీలనకు స్వీకరించినది.

యు పి అసెంబ్లీ శ్రీ కేశవ సింగ్‌కు గత మార్చి-14 వ తేదీన 7 రోజుల శిక్ష విధించింది. దానిని సవాలుచేస్తూ కేశవ సింగ్ దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచి కొట్టివేసినది.

ఈ డివిజన్ బెంచి తీర్పుపై అప్పీలుకు కేశవసింగ్ ఇప్పుడు దరఖాస్తు చేశారు.

ఆదర్శకళాశాల

జమ్మికుంట

(హుజురాబాద్ తాలూకా, కరీంనగర్ జిల్లా)

పి.యు సి. (సైన్స్) మరియు పి.యు.సి.(ఆర్ట్స్) తరగతులలో ఇంకా కొన్ని సీట్లు లభ్యమగును. వెంటనే కళాశాలకు దరఖాస్తు చేయవలసిందిగా అభ్యర్థులను కోరడమైనది.

సం/-
అధ్యక్షులు
ఆదర్శ కళాశాల

గత సంవత్సరం కంటే ఆహారోత్పత్తి పెరుగుదల

కేంద్ర ఆహార మంత్రి సి. సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 17

దేశంలో రసాయనిక ఎరువుల అవసరాలను పరిశీలించి ఇక్కడి ఉత్పత్తిదారులు పోను తక్కువపడే పరిమాణాన్ని విదేశాలనుండి దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది.

రాజ్యసభలో శ్రీ సత్యప్రియ విద్యాలంకార్ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం పై విషయం తెలిపారు.

విదేశసంస్థలుకొన్ని రసాయనిక ఎరువుల కర్మాగారాలు నెలకొల్పడానికి స్థానిక పారిశ్రామిక వేత్తలతో డ్యాటుకు సిద్ధంగా ఉన్నాయని అయన తెలియజేసారు.

గత సంవత్సరంకంటే 1964-65 సంవత్సరం ఆహారోత్పత్తి మొత్తం మీద ఇంచుమించు 8 5 మిలియన్ టన్నులు పెరిగిందని శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

ధరలు పెరగడానికి కారణం పాధారణ ఆర్థిక పరిస్థితి, నిల్వలు చెనిపెట్టాలనే రైతు మన స్తత్వం అని ఆయన అభిప్రాయ పడ్డారు.

19వ తేదీ సాయంత్రం భుట్టో ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 17

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి జుల్ఫీ భుట్టో ఆగస్టు 19 సాయంత్రం ఐదున్నర గంటలకు ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్సు విమానంలో కరాచీ నుంచి పాలం విమానాశ్రయానికి చేరుకుంటారు.

మెడికల్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భూషణరావు గారి కుమార్తె విజయలక్ష్మికి శ్రీ వి. వెంకటరత్నంగారి కుమారుడు చంద్రమోహనకు ఈ నెల 14వ తేదీన వివాహం జరిగింది.

కచ్ ఒప్పందంపై లోక్ సభలో చర్చ

(1వ పేజీ తరువాయి)

డంలో కొంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఒక కాంగ్రెసు సభ్యుడు హెచ్చరించారు.

పాకిస్తాన్ దురాక్రమణ చర్యలనుండి భారతదేశం గుణపాఠం నేర్చుకోవాలనీ, పొరసంబంధమైన వేగ చర్యలు, సైనిక సంబంధమైన వేగు చర్యల విషయంలో ఇతోధికంగా శ్రద్ధవహించాలనీ దురాక్రమణ దారుల ఎదుర్కొనటానికి సవిధమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందో పరిశీలించాలనీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె సి. పంత్ కోరారు.

భారత దేశం ఎన్నుకొనివచోట ఎన్నుకొనిన సమయంలో నిర్ణయించుకున్న విధంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ముందుగానే సైనిక చర్యలు ప్రారంభించడానికి తగు విధంగా సమాయత్తం కావాలని అయన కోరారు.

కచ్ ఒప్పందాన్ని కాశ్మీర్ లో ఇటీవల జరిగిన సంఘటనలను కలగాపులగం చేయరాదని ఇండిపెండెంట్ సభ్యుడు ఫ్రాంక్ అంథోనీ విజ్ఞప్తి చేశారు

కచ్ ఒప్పందం ఇతర దేశాలలో భారతదేశంపట్ల గౌరవాన్ని ఇనుమడింపచేసినదని ఒక వైపు ఈ ఒప్పందం అమలుకు చర్యలు గైకొంటూనేమరొక వైపు కాశ్మీర్ లో పాకిస్తాని గెరిల్లాల దాడులను తగు విధంగా ఎదుర్కొనాలనీ ఇవసరమైతే ఈ గెరిల్లాల స్థావరాలపై బాంబులు వర్షం కురిపించాలనీ, ఉభయ దేశాలమధ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉన్నాసరే ఈ స్థావరాలపై దాడిచెయవలసిదేనని ఫ్రాంక్ అంథోనీ అన్నారు.

కచ్ ఒప్పందం "పాపభూయిష్టంగా ఉన్నదని ఆచార్య కృపలానీ విమర్శించారు ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని. విదేశాంగ మంత్రుల సమావేశాన్నికూడా రద్దు చేయాలని. రొమ్ము పైకి తిమెన నిలిపిఉండగా పాకిస్తాన్ తో చర్చలు సాధ్యంకాదని ఆయనఅన్నారు.

కాశ్మీర్ పై పాకిస్తాన్ దాడులను ప్రస్తావిస్తూ "కత్తి దూసిపించి ప్రతికే బాగా చివరకు చావాల్సిందేనని" కృపలానీ అన్నారు.

ఇండిపెండెంట్ సభ్యుడు ప్రకాశ్ వీర్ శాస్త్రి ప్రసంగిస్తూ దురాక్రమణ దారుతో రాజీ సాధ్యంకాదని అన్నారు

యుద్ధమే తప్ప రాజీగురించి ఆలోచించలేని పాకిస్తాన్ ఒప్పందాలు ఒప్పందాల పాటించడం గురించి ప్రధాని శాస్త్రి ఎందుకుపట్టింపు చూపుతున్నాడో తనకు అర్థంకావడంలేదని ప్రకాశ్ వీర్ శాస్త్రి అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ దినేష్ భట్టాచార్య కచ్ ఒప్పందాన్ని సమర్థించారు.

సరిహద్దు వివాదాలను ట్రిబ్యునల్ కు నివేదించాలనే సూత్రాన్ని పైకితో మనకుగల సరిహద్దు వివాదానికి కూడా వర్తింపచేయాలని కోరారు.

మీ పళ్ల తోటల లాభాలను

CYANAMID

మెలాథియోన్‌తో

అధికం చేయండి

కీటకాల బెడద నుంచి పళ్ల తోటలను కాపాడే క్షేమకరమైన క్రిమినాశని

సయానమిడ్ మెలాథియోన్ శక్తివంతమైన సర్వవిధ కిమి సంహారిణి

సయానమిడ్ మెలాథియోన్ బజారులో దొరికే ఏ ఇతర క్రిమినాశని కన్నా ఎక్కువ రకాల కీటకాలనూ, పీడనూ అడ్డుతగలకుండా నిర్మూలిస్తుంది. 90 రకాల వంటలను నాశనం చేసే మరు రకాల పీడ పురుగులనూ, పక్షులనూ, కోళ్ళనూ, జంతువులనూ, మనుషులనూ హాని కలిగించే కీటకాలను సంహరిస్తుంది. వళ్లతోటలకు పీడలా వచ్చే ఏఫిడ్స్, బడ్ మాత్స్, ఫ్రూట్ స్పైస్, లీఫ్‌హాపర్స్, మిలీ బగ్స్, మైట్స్, స్కేల్ ఇన్‌సెక్ట్స్ వంటి వాటిని నిమిషాల మీద నాశనంచేస్తుంది. సయానమిడ్ మెలాథియోన్ ఒక్క చుక్క వేస్తే చాలు, వేలకొద్దీ కీటకాలు వెంటనే వస్తాయి! పైగా ఇతర క్రిమినాశక ద్రవ్యాలకు భిన్నంగా మొండికెత్తిన కీటకాలను కూడా ఇది తుడిచిపెడుతుంది.

అయినా సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది

సయానమిడ్ మెలాథియోన్ క్షేమకరమైనది కనుకనే, దీన్ని చల్లిన కొద్ది గంటల్లోనే వళ్లకోసి, వంతకు వంప వచ్చు; పక్షులకూ, కోళ్లకూ, పొలంలో పనిపాటలు చేసేవారికి ఏ ప్రమాదమూ జరగదు; తోటలో చల్లేటప్పుడు ముక్కుసేమతో పక్కనేవంత క్షేమకరమైనది.

సయానమిడ్ మెలాథియోన్ చల్లండి...ఏ ఏటికా యేడు ఏ పంటకా పంట పుష్కలంగా పండించండి.

గుర్తుంచుకోండి:
సయానమిడ్ తన్న పొగిందని పరిశోధన, పాడియ ప్రగతి పరికరమే జీవసయానమిడ్ మెలాథియోన్. క్షేమం, ప్రయోజనకరం అయిన క్రిమినాశని తయారికి ఈ సంస్థ మార్గదర్శకమైన కృషి చేసింది. అందుకే సయానమిడ్ మెలాథియోన్ ఉత్తమ క్రిమినాశనికి మరో పేరు అయింది.
సయానమిడ్ మెలాథియోన్ మూడు రూపాలలో దొరుకుతుంది: 60% ఎమల్సిఫయబుల్ కన్సెంట్రేట్, 25% వెట్టబుల్ పౌడర్, 5% డస్ట్

CYANAMID

మెలాథియోన్

పంట చీడలకు క్షయకరం
పల్లె రైతులకు క్షేమకరం

సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బాక్సు 1994, బొంబాయి 1.